www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 19 సెప్టెంబర్ 2025
5
అన్నమయ్య



రేపు విద్యుత్ భవన్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్ : దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 20వ తేదీన ఎస్ఇ కార్యాలయం ఎదుట జరుపతలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎ.వి.రమణ పిలుపునిచ్చారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొన్ని సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న అందరిని వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి అరియర్స్‌ను విడుదల చేయాలని, అపరిమితంగా మెడికల్ అలవెన్సులు ఇవ్వాలని కోరారు. బీమా సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం రూ.46 వేలు ఇవ్వాలని, రెగ్యులర్ ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న 3డిఎలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై పలు మార్లు యాజమాన్యానికి, అటు ప్రభుత్వానికి విన్నవించుకున్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దశల వారి ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ధర్నా చేపట్టనున్నట్లు చెప్పారు. సమావేశంలో యూనియన్ డివిజన్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యంరాజు, డివిజన్ అధ్యక్షులు నగేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు పిఆర్‌సి ప్రకటించాలి

- ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

మున్సిపల్ కార్మికులకు 12వ పిఆర్‌సిని వెంటనే అమలు చేయడం ద్వారా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.చంద్రశేఖర్, అబ్బవరం రామంజులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను ఆప్కాస్ రద్దు చేసి కార్మికుల నిర్వహణను ఏజెన్సీలకు అప్పజెప్పి ఉద్యోగ భద్రత లేకుండా చేసే విధానాన్ని వెంటనే ఆపివేయాలని పేర్కొన్నారు. కార్మికులను రెగ్యులర్ చేయాలని, గత సమ్మె కాలపు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు వర్తింపయాలని తెలిపారు. తల్లికి వందనం ఇవ్వాలని కోరారు. ఇంజినీరింగ్ కార్మికులకు పెంచిన వేతనం ఆగస్టు నుండి ఇవ్వాలని కోరారు. కొబ్బరి నూనె, సబ్బులు గ్లవుజులు, యూనిఫామ్ నాణ్యమైన పనిముట్లు ఇవ్వాలని తెలిపారు. డ్రైవర్లకు 36 జిఒ ప్రకారం రూ.24,500 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు బి.వి.రమణ, రాంబాబు, చెన్నయ్య, అగ్గిరాముడు, శంకరయ్య, దేవా, తిరుపాల్, సిద్దయ్య, మంగమ్మ, ఉమా, మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

మదనపల్లె అర్బన్: మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు 12వ పిఆర్‌సి ప్రకటించి, ఆ మేరకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ యూనియన్ డివిజన్ కన్వీనర్ రామకృష్ణ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు 12వ పిఆర్‌సి ప్రకారం జీతాలు చెల్లించాలని, గత సమ్మె కాలంలో బకాయి పడిన జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విధుల్లో ఉంటూ



రాజంపేట : నిరసన తెలుపుతున్న మునిసిపల్ కార్మికులు



రాయచోటి : మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సిఐటియు కార్మికులు

కార్మికుడు మరణించినా, అనారోగ్యంతో రిటర్మెంట్ అయిన వారి పిల్లలకే ఉద్యోగాలు కల్పించాలని పేర్కొన్నారు. పర్మినెంట్ కార్మికులకు డిఎ బకాయిలు, సరెండర్ లీవు బకాయిలు చెల్లించాలని కోరారు. జిఒ నెంబర్ 36ను అమలు చేయాలని తెలిపారు. వయోపరిమితిని 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. దహన సంస్కారాలకు రూ.20 ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పారిశుధ్య కార్మికులకు వెంకప్పకోట గ్రామంలో స్థలాలను కేటాయించారని ఇంత వరకూ పట్టాలు మంజూరు చేయకపోవడంతో ఇంతవరకు మున్సిపల్ కార్మికులు ఇల్లు నిర్మించుకోలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆ స్థలాలకు పట్టాలు మంజూరు చేసి, హౌసింగ్ స్కీం కింద ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత కరోనా కాలంలో నియమించుకున్న 80 మంది దినసరి పారిశుధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతం వెంటనే చెల్లించాలని, వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ప్రమీలను కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ సభ్యులు లక్ష్మీదేవి, రాజు, వెంకటరమణ, కృష్ణప్ప, శ్రీరాములు, కార్మికులు పాల్గొన్నారు.

రాజంపేట అర్బన్ : గత ప్రభుత్వంలో మునిసిపల్ కార్మికులు చేసిన 17 రోజులు సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.రమణ డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మున్సిపల్ కార్మికులు పురపాలక కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కార్మికులకు 12వ పిఆర్‌సి అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆరోగ్య మరియు ప్రమాద బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో ప్రసాద్, కోదండ, సురేష్, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను రక్షించండి

- రణభేరిలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రపంచ బ్యాంకుతో చేసుకొన్న ఒప్పందం సాల్ట్ పథకంలో ఈరోజు పాఠశాల ప్రభుత్వ విద్యారంగం బలహీన పడుతుందని, తక్షణం ప్రభుత్వం సాల్ట్ పథకాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ చేపట్టిన రణభేరి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని రాజంపేటలో యుటిఎఫ్ నాయకులు భువన గిరిపల్లి ఆర్చి వద్ద నుంచి పాత బస్టాండ్ మీదుగా ఆర్‌టిసి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎన్‌జిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలు చేస్తూ నాణ్యమైన విద్యార్థులను తయారు చేయడం, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థిని తయారు చేయటం లక్ష్యంగా ప్రపంచ బ్యాంకు నుంచి రూ.1860 కోట్లు అప్పు తెచ్చుకుందని పేర్కొన్నారు. ఈ అప్పులో భాగంగా ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరచడమే ప్రధాన లక్ష్యంగా అప్పు ఉందని విమర్శించారు. దీన్ని రద్దు చేయాల్సిన నూతన కూటమి ప్రభుత్వం యధాతథంగా దీన్ని కొనసాగిస్తూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలహీన పరుస్తుందని విమర్శించారు. సాల్ట్ పథకం వలనే నేడు పాఠశాల పని దినాల్లోనే శిక్షణ ఇస్తున్నారని, రకరకాల బోధనేతర కార్యక్రమాలను ఉపాధ్యాయులపై రుద్దుతున్నారని, బలవంతం చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. సాల్ట్ పథకానికి సమాచారాన్ని, గణాంకాల్ని ఇవ్వటం కోసం, గిన్నిస్ బుక్ రికార్డుల కోసం ఉపాధ్యాయులను మానసిక వేధింపులకు గురిచేయటం, పిల్లలకు అక్షరాలు చెప్పకుండా చేసేటువంటి ధోరణి వల్లే నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందనే అంశాన్ని ప్రభుత్వం గమనించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం బోధనేతర కార్యక్రమాలు అన్నిటి నుంచి ఉపాధ్యాయులకు



రైల్వేకోడూరు : పాఠశాలలో సమస్యలు తెలుసుకుంటున్న యుటిఎఫ్ నాయకులు



రాజంపేట : స్కూటర్ ర్యాలీలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు

విముక్తి కలిగించాలని, స్వేచ్ఛాయుత వాతావరణంలో భోదనకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రపంచ బ్యాంకుకు గణాంకాలు ఇవ్వటం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య వస్తుందా అని సూటిగా ప్రశ్నించారు. 2023 జూలై నుండి ఇవ్వాల్సిన 12వ పిఆర్‌సి చైర్మన్‌ను ఇంత వరకు నియమించలేదని, నాలుగు డిఎలు బకాయిలు ఉన్నాయని, సిపిఎస్ రద్దు చేయాలని కోరారు. వీటన్నిటిమీద ఒక్కరోజు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉపా ధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం 12వ పిఆర్‌సి కమిటీ చైర్మన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మిరాజ, ఎస్.జయచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.హరి ప్రసాద్, జాబీర్, రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్ రాజు, జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బయ్య, రమణమూర్తి, మండల అధ్యక్షులు నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి శివయ్య, రఫీ, మాధవ మూర్తి, నరసింహారావు, రవిచంద్ర ప్రసాద్, యు.వెంకట సుబ్బయ్య, కే.శివ కుమార్, ఎన్.శ్రీనివాసులు, ఎం.వెంకట రమణ, డి.ఈశ్వర రాజు, సాంబ శివ రావు, చంద్రయ్య, ఉదయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు : పట్టణంలో యుటిఎఫ్ రణభేరి కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆ సంఘ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి, పిఆర్‌సి అమలు, సిపిఎస్, 117 జిఒను పూర్తిగా రద్దు చేయాలని సాల్ట్ పథకం పూర్తిగా రద్దు చేయా లని, ఆన్లైన్ పనులు ఉపాధ్యా యులకు తగ్గిస్తామని చెప్పి మరింతగా పెంచడాన్ని తప్పు పట్టారు. కార్య క్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.మనోహర, వి.రామ్మూర్తి, ఆర్థిక కార్యదర్శి పి.నరసింహుడు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సంపత్‌కుమార్, నారాయణ, సుధాకర్, శ్రీనివాసులు, దస్తగిరి, సోమశేఖర్, సిద్ధారెడ్డి పాల్గొన్నారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోండి

- సబ్ కలెక్టర్‌కు బిఎస్‌పి వినతి

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

భావిభారత పౌరులుగా తీర్చి దిద్దాల్సిన విద్యార్థులను దుర్భాషలాడి ఇంటికి పంపించేసిన ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రబాబుపై చర్యలు తీసుకోవాలని గురువారం బిఎస్‌పి నాయకులు సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జి మిద్దేపల్లి బాలాజి మాట్లాడుతూ పట్టణంలోని మాయాబజార్ వివేకానంద హైస్కూల్లో చదువుతున్న పదిమంది 10వ తరగతి విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు రాజేంద్ర బాబు దుర్భాషలాడడం, తోటి విద్యార్థుల ఎదుట ఛీదరించుకోవడం, విద్యార్థుల తల్లి దండ్రులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. తిండికి గతిలేక, ఫుడ్‌కి గుడ్డుకి స్కూల్ కు పంపుతున్నారా అని అసభ్యంగా మాట్లాడి ఇంటికి పంపేశారన్నారు. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్చుకోకపోతే డిఇఒకు ఫిర్యాదు చేస్తామనడంతో కొంతమంది విద్యా ర్థులను చేర్చుకొన్నారని తెలిపారు. లోకేష్ అనే విద్యార్థిని కూడా ఇంటికి పంపడంతో ఆ విద్యార్థి తల్లిదండ్రులు బహుజన్ సమాజ్ పార్టీని, స్టూడెంట్ యూనియన్‌నిఆశ్రయించారని అన్నారు. విద్యార్థి భవిషత్తు కోసం వెంటనే స్పందించి సదరు హెచ్‌ఎం పై చర్యలు తీసుకోవాలని, ఆ విద్యార్థి యధావిధిగా పాఠశాలకు వెళ్లేలా చూడాలని సబ్ కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశామ న్నారు. సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో స్టూడెంట్స్ యూనియన్ లీడర్ శ్రీనాథ్, బిఎస్‌పి శ్రేణులు పాల్గొన్నారు.

రైతు బజార్‌లో కిలో రూ.8లకే ఉల్లి

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

ప్రభుత్వం ఉల్లిపాయలను కిలో రూ.8లకే రైతు బజార్లు, మార్కెట్ యార్డులలో విక్రయిస్తున్నట్టు జిల్లా మార్కెటింగ్ శాఖ ఎడి త్యాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయచోటి రైతు బజారు, మదనపల్లి రైతు బజార్, పీలేరు మార్కెట్ యార్డులలో కర్నూలు ఉల్లిపాయలు అందుబాటులో ఉన్నాయన్నారు. కిలో రూ.8 చొప్పున వినియోగదారులు వాటిని కొనుగోలు చేయవచ్చునని చెప్పారు. ప్రతి వినియోగదారుడు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చౌకధరల దుకాణాల నిత్యావసర పథక లబ్ధిదారులకు పంపిణీ చేసిన రేషన్ గుర్తింపు కార్డుల స్థానంలో కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రఘురాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎటిఎం కార్డు పరిమాణంలో కార్డు ముందు వైపు ప్రభుత్వ అధికారిక చిహ్నం, కుటుంబ పెద్ద చిత్రం, రేషన్ దుకాణం సంఖ్య, క్యూఆర్ కోడ్ వంటి సెక్యూరిటీ ఫీచర్స్‌తో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించామన్నారు. కోడ్ స్కాన్ చేస్తే కుటుంబానికి సంబంధించి తీసుకునే సరుకుల వివరాలన్నీ కనిపించేలా కార్డును డిజైన్ చేయడమైనదన్నారు. జిల్లా వ్యాప్తంగా అర్హులైన 4,87,238 రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. క్యూఆర్ కోడ్ కలిగిన ఈస్మార్ట్ రేషన్ కార్డులను రేషన్ దుకాణాలకు మ్యాపింగ్ చేసిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా వృద్ధులు, వికలాంగుల కార్డుదారులకు ఇంటి వద్దనే పంపిణీ, ఏ రేషన్ దుకాణానికి సంబంధించిన కార్డును అదే రేషన్ దుకాణం నుండి తమకు కేటాయించిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగి ద్వారా పొందవచ్చున్నారు. జూలై 1వ తేదీ నుండి సెప్టెంబర్ 30 మధ్య అర్హత కలిగిన కార్డులను రెండవ దశలో జారీ చేయబడతాయి న్నారు. జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ప్రజాప్రతినిధుల సమక్షంలో పండుగ వాతావరణంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తామన్నారు. ఈ విషయంలో జిల్లాలోని తహశీల్దార్లు, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్లు, జిఎస్‌డబ్ల్యూడబ్ల్యూఎస్, ఉద్యోగులు, రేషన్ షాపు డీలర్లు అందరు సమన్వయంతో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సజావుగా జరిగేలా చూడవల సినదిగా సంయుక్త కలెక్టర్ వారు ఆదేశాలు జారీచేయడమైనదని పేర్కొన్నారు.

24న 'అన్నమాచార్య'లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో ఈ నెల 24వ తేదీన ఉదయం 9 నుండి 12 గంటల వరకు అరబిందో ఫార్మా లిమిటెడ్ నాయుడుపేట బ్రాంచ్ వారిచే ప్రాంగణ ఎంపికలు నిర్వహించనున్నట్లు అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత తెలిపారు. గురువారం ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాంపస్ నియామకాలకు ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ బి.ఫార్మసీ, ఎంఎస్‌సి, బిఎస్‌సి అర్హత కలిగిన 2023, 2024, 2025లో ఉత్తీర్ణత చెందిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు అన్నమాచార్య ఫార్మసీ కళాశాలకు విచ్చేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల నియామక అధికారి యు.నరసింహులు, అసోసియేట్ ప్రొఫెసర్ ఫార్మసిటికల్ అనాలసిస్ బృందం పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

- కలెక్టర్ నిశాంత్ కుమార్



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి-పీలేరు

జిల్లా అభివృద్ధికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నియోజకవర్గంలోని అన్ని మండల, అగ్రికల్చర్, హార్టికల్చర్, సిరికల్చర్, పశుసంవర్ధక శాఖ, సివిల్ సప్లై, మైనర్ ఇరిగేషన్, రీ సర్వే, విద్యాశాఖ, స్త్రీశక్తి పథకం, అన్నదాత సుఖీ భవ, పి4, గృహ నిర్మాణ, పంచాయతీరాజ్, స్వమిత్వ, ఐవిఆర్ఎస్, ఎపి ఎస్‌పిడిసిఎల్ తదితర శాఖల మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అప్పగించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టిని సారించాలని ఎంపిడిఒలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఎంపిడిఒ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రతి 15 రోజులకు ఒకసారి తాగునీటి వనరులను తనిఖీ చేయాలని, ఎస్ఒపి అనుసరించి నీటి సరఫరా ట్యాంకులను సింహం చేయించే పనులతో పాటు క్లోరినేషన్ తప్పనిసరిగా చేయించాలని పేర్కొన్నారు. నీటి సరఫరా పైపులైన్లు ఎక్కడా డ్రైనేజీ లైన్లతో కలవకుండా చర్యలు తీసుకోవాలని, అలాంటి చోటు ఎక్కడైనా ఉంటే, సంబంధిత పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఒ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సంయుక్తంగా బాధ్యత వహించాలని సూచించారు. నీటి ట్యాంకులపై సరైన మూతలు ఉండేలా చూసుకోవాలని, అలా లేకుంటే పక్షులు, ఎలుకలు, చెత్త వంటివి నీటిలో పడే ప్రమాదం ఉందన్నారు. ట్యాంకుల శుభ్రపరిచే పనులు క్రమం తప్పక చేయించాలని, ఈ వారం చివరికల్లా ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సమిష్టి నివేదిక ఇవ్వాలని, పైప్‌లైన్‌లు ఎక్కడా డ్రైనేజీ పక్కన లేకుండా, ట్యాంకులుకు మూతలున్నాయా లేదా, క్లోరినేషన్ సక్రమంగా జరుగుతోందని నిర్ధారించుకొని నివేదికలను అందజేయాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో తాగునీటి సమస్య పెద్దగా లేదని, పంపిణీ, నిర్వహణ, పరిశుభ్రత అంశాల్లో కఠిన చర్యలు అవసరమన్నారు. జిల్లాలోని అన్ని మండల అభివృద్ధి అధికారులు, గ్రామ పంచాయతీలు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కలకడ మండలంలోని వాటర్ సప్లై పాయింట్లను పరిశీలించి నీటి కొరత సమస్యలు ఎదుర్కొనే గ్రామాలకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా రైతు బావుల సమీపంలో అదనపు రీచార్జ్ స్ట్రక్చర్స్ ఏర్పాటు చేసి, ఈ ప్రణాళికలపై రైతులతో చర్చించి వారి సూచనల ఆధారంగా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జిల్లా అధికారులు, డివిజన్, మండల స్థాయి పనులకు మాత్రమే పరిమితం కాకుండా కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలని, వచ్చే ఆరు నెలలు, ఒక ఏడాదిలో మీరు చేయాలనుకున్న కొత్త పనులకు ప్రతిపాదనలు, ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, తదుపరి సమావేశంలో వాటిపై సమీక్ష ఉంటుందని తెలియజేశారు. అంతేకాకుండా జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, ఇతర ప్రాజెక్టులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాటిపై చర్యలకు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటి సారీ పీలేరు నియోజకవర్గానికి విచ్చేసిన కలెక్టర్‌కు ఆర్‌డిఒ శ్రీనివాస్, డిఆర్‌డిఎ పీడీ నాగేశ్వరరావు, పీలేరు తహశీల్దారు రవికుమార్, సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష పుష్పగుచ్ఛం అందించి, దుశ్శాలువలతో సత్కరించారు. సమావేశంలో డిపిఒ రాధమ్మ, జిఎస్‌డబ్ల్యూఎస్ లక్ష్మీపతి, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, వాల్మీకిపురం, కలికిరి, కలకడ, గుర్రంకొండ, కెవి పల్లి తహశీల్దార్లు, ఎంపిడిఒలు, అగ్రికల్చర్, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ, ఆర్అండ్‌బి, ఇరిగేషన్ అధికారులు, ఎంఇఒలు, మండల సర్వేయర్లు, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల అవకతవకలపై హౌస్ కమిటీ వేయాలి : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె మెడికల్ కళాశాల భవనాల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని, నిజనిర్ధారణకు హౌస్ కమిటీ వేయాలని గురువారం జరిగిన ఎపి అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఆ కమిటీలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కూడ వుండేలా చూడాలని, అప్పుడే భవన నిర్మాణంలో జరిగిన అవినీతిని వారు కూడా గుర్తించే అవకాశం వస్తుందని పేర్కొన్నారు. మదనపల్లి మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి ఇప్పటికి రూ.65 కోట్లు నిధులు డ్రా చేశారని వెల్లడించారు. ఒకసారి మెడికల్ కళాశాల నిర్మిస్తే ఆ భవనాలు కనీసం వందేళ్ళైనా ఉండాలన్నారు. అయితే ఇప్పటికే నిర్మితమైన కొంతశాతం మదనపల్లె మెడికల్ కళాశాల భవనాలు, నాణ్యత లోపాల కారణంగా పదేళ్ళలోనే కూలిపోయే ప్రమాదం ఉందని అసెంబ్లీ సాక్షిగా ఎండగట్టారు. ఈ కళాశాల భవన నిర్మాణ పనుల్లో ప్రస్తుత ఎంపీ, మాజీ మంత్రి, వారి అనునాయులు చాలా అవకతవకలు చేశారని ఆరోపించారు. ఈ కళాశాల భవన నిర్మాణ లోపాలను పరిశీలించడానికి హౌస్ కమిటి ఏర్పాటు చేయాలని, ఈ కమిటీలో మాజీ ముఖ్యమంత్రి కూడా ఉండేలా చూడాలని కోరారు. హౌస్ కమిటీ క్షేత్రస్థాయిలో మెడికల్ కళాశాల భవనాలను పరిశీలించి వాటి నాణ్యతను తెలుసుకోవాలని, భవన నిర్మాణ కాంట్రాక్టరును బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా చేసిన నిర్మాణాల వల్ల కళాశాలలో చదివే విద్యార్థులకు భద్రత ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాలలో భావిభావితరాల విద్యార్థులు చదువుకోవడానికి నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా భవన నిర్మాణాలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. దీనిపై హౌస్ కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయని విజ్ఞప్తి చేశారు.

తప్పులతడకగా భూముల రీసర్వే : 'నల్లారి'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-పీలేరు: ప్రభుత్వంలో చేపట్టిన జగనన్న రీసర్వే తప్పుల తడకగా మారిందని ఆ సమస్యలను సరిచేసి రైతులకు న్యాయం చేయాలని పీలేరుఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఎమ్మెల్యేకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ నియోజకవర్గంలో 63 గ్రామాల్లో భూములు రీ సర్వే జరిగింద న్నారు. ఇందులో జరిగిన పొరపాట్లతో రైతులు తమ అవసరాల కోసం భూములపై రుణాలు పొందాలన్నా, అమ్ముకోవాలన్నా రిజిస్ట్రేషన్ జరగడం లేదని, జిల్లాలోనూ పలుచోట్ల రైతులు ఇలాంటి ఇబ్బందులే ఎదుర్కొంటు న్నారని, జగనన్న రీ సర్వేతో రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూర లేదని తెలిపారు. ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా తీసుకు వెళ్ళినట్లు ఆయన తెలిపారు. వెంటనే సంబంధిత మంత్రులు స్పందించి రైతుల సమస్యకు పరిష్కార మార్గం చూపించి, రైతులకు న్యాయం చేయాలని ఆయన సభాముఖంగా కోరారు.

వెదురు వస్తువులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్ : ప్రతి ఒక్కరూ వెదురు వస్తువులను వినియోగించడం, వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని జిల్లా మేదర సంఘం అధ్యక్షులు వెంకటే శ్వర్లు పిలుపునిచ్చారు. ప్రపంచ వెదురు దినోత్సవం పురస్కరించుకొని గురువారం రాయచోటి పుర వీధుల్లో మేదర కులస్తులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని దెబ్బతీసే ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతి ఒకరూ నిలిపివేయాలన్నారు. ప్లాస్టిక్ స్థానంలో వెదురును ఉపయోగించి తయారు చేసిన వస్తువులను వినియోగించాలని చెప్పారు. వెదురు వస్తువుల వినియోగంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు.



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశ్వర్లు

వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

ప్రభుత్వం పది వైద్య కళాశాలలను పిపిపి పద్ధతుల్లో చేస్తున్న ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తమ పార్టీ ఉద్యమిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పి.మణి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక మెడికల్ కాలేజ్ పెట్టి సామాన్యులకు సైతం మెడికల్ కోర్సులు అందుబాటులోకి తెచ్చే విధంగా 17 కాలేజ్‌లు తెచ్చిందని పేర్కొన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి నేడు పూర్తిగా కళాశాలలను ప్రయివేట్‌కు అప్పచెప్పడం అంటే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, పేద విద్యార్థులకు, పేదలకు ఉచిత వైద్యంతో పాటు రిజర్వేషన్ల రద్దును కోరుకోవడమేనని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయమని మండిపడ్డారు. వెంటనే 107, 108 జిఒలు రద్దు చేయాలంటూ డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ మదనపల్లి మెడికల్ కాలేజ్‌కి స్థలంతో పాటు రూ.390 కోట్లు డబ్బులు మంజూరు చేసి అందులో రూ.20 కోట్లు ఖర్చు చేసి భవనాలు నిర్మించి నేడు ప్రయివేట్ వ్యక్తుల చేతిలో పెట్టడమంటే వైద్య రంగం కేవలం కార్పొరేట్ల కోసమేననే అనుమానాలు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం పేదలకు అందుబాటులోకి ఉచిత విద్య, వైద్యం తెచ్చే విధంగా సిపిఎం నిరవధిక ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రామాంజులు, సి.హెచ్.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కష్టపడే ప్రతి కార్యకర్తకూ సముచిత స్థానం

- టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, సిద్ధవటం మండలంలోని ప్రతి గ్రామంలో టిడిపి బలోపేతానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు కార్యకర్తలకు సూచించారు. గురువారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సిద్ధపటం మండల నాయకులు, ప్రస్తుతం ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జిలు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భేగా జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ అతి త్వరలో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రతి పంచాయితీపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. కష్టపడే వారికి అండగా ఉంటానని, సమైక్యంగా ఉంటే టీడీపీ కి తిరుగులేదని అన్నారు. ప్రతి ఒక్కరి బయోడేటా అధిష్టానం వద్ద ఉందని, ఒక నెలలో ప్రతి కార్యకర్త సమస్యలకూ పరిష్కారం చూపుతామని తెలిపారు. అధికారులు ప్రజలు, నాయకులతో కలిసి పని చేయాలని, ప్రతి నాయకునికి పనితీరు ఆధారంగా ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. అధికారంలో ఉన్నాం కాబట్టి అందరిని కలుపుకు వెళ్ళాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాయకులు పని చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, తాను అన్నివిధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సిద్ధవటం మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి : డిఎస్‌పి



రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న డిఎస్‌పి మహేంద్ర

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని మదనపల్లి డిఎస్‌పి ఎస్.మహేంద్ర అన్నారు. గురువారం నిమ్మనపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుల స్థితిగతులపై ఆరా తీశారు. రిజిస్టర్లను, వివిధ కేసులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మద నపల్లి రూరల్ సర్కిల్ సిఐ సత్యనారాయణ, స్థానిక ఎస్‌ఐ తిప్పేస్వామి వివిధ కేసులకు సంబ ంధించిన సమాచారాన్ని డిఎస్‌పికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింద న్నారు. ప్రస్తుతం యువత చెడు వ్యసనాలకు అలవాటు పడుతూ, ఆవేశాలతో చేసిన పనులకు రౌడీ షీటర్లుగా రికార్డులోకి ఎక్కుతుండగా, మరి కొందరు అనుకొని సందర్భాలలో చేసిన పొరపాటు పనులకు రౌడీషీటర్లుగా రికార్డుల్లో ముద్ర వేసుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా రౌడీ షీటర్లు అందరూ సమా జంలో బాధ్య తాయుతంగా మెలగాలని సూచించారు. కష్టపడి పనిచే సుకుంటూ కుటుంబాన్ని పోషించు కోవాలని తెలిపారు. రౌడీ షీటర్ల వల్ల ప్రజ లకు ఎటువంటి ఇబ్బంది, అసౌకర్యం కలగకూడదని, అలా కాకుండా వారి వల్ల ప్రజలకు ఇబ్బందులు కలిగితే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చ రించారు. అనంతరం సచివాలయ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహిం చారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పై ఆరా తీసి పరిష్కరించడానికి చర్యలు చేప ట్టాలన్నారు. త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్ని కల సందర్భంగా తీసుకోవాల్సిన విధివిధానాలపై సూచనలు అందించారు. గ్రామాలలో శాంతి భద్రతలను నెలకొల్పాలన్నారు. పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రజలతో స్నేహ పూర్వకంగా మాట్లా డాలని వారికి తగిన న్యాయం చేయాలని సూచించారు. గ్రామాలలో జరిగే అసాంఘిక కార్యకలా పాలపై ప్రజలు కూడా పోలీసులకు సమాచారం అంది ంచి సహకరిం చాలని కోరారు. కార్యక్ర మంలో మదనపల్లె రూరల్ సర్కిల్ సిఐ సత్యనారాయణ ఎస్‌ఐ తిప్పేస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

చకచకా మంగళపల్లి రోడ్డు నిర్మాణ పనులు

ప్రజాశక్తి-గాలివీడు

మండల పరిధిలోని అరవీడు పంచాయతీ మంగళపల్లిలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయని పంచాయతీరాజ్ జెఇ రాజశేఖర్ తెలిపారు. మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.1.88కోట్లతో పనులు ప్రారంభమై అయ్యాయని తెలిపారు. గాలివీడు మండల కేంద్రంలో అరవీడు, గరుగుపల్లి, తలముడిపి, నూలివీడు, గుండ్ల చెరువు, గాలివేడు పంచా యతీలలో పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గరుగుపల్లి రూ.15 లక్షల సిసి రోడ్డు, అరవీడు కురుమయ్యగారి పల్లె వద్ద రూ.14 లక్షలు సిసి రోడ్డు, గాండ్లపల్లిలో రెండు లక్షలు, అరవీడు కస్పాలో 34 లక్షలు, తలముడిపిలో రూ.43లక్షలు, నూలువీడులో రూ.20 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. గుండ్లచెరువులో నాలుగు లక్షలు గాలివీడులో బుర్రలవీధి, పోలేరమ్మ గుడి వద్ద రూ.15లక్షలు, గాలివీడు ఇరిగేషన్ కోటర్స్ వద్ద కల్వర్టు కొరకు రూ.10 లక్షలు, గరుగుపల్లి రూ.39 లక్షలతో రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు.

ఘనంగా 'యల్లటూరు' పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జి యల్లటూరు శ్రీనివాసరాజు సోదరుడు, మాజీ జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘన ంగా నిర్వహించారు. యల్లటూరు భవన్‌లో కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంద ర్భం గా కూటమి నాయకులు శివరామరాజునుఘనంగా సన్మానించారు.

బాధిత కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అనంతసముద్రం గ్రామ పంచాయతీ పుల్లారెడ్డిపల్లి దళితవాడలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో విడ్స్ సంస్థ ద్వారా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు బ్యాంక్ పథకాల పట్ల క్లస్టర్ కో-ఆర్డినేటర్ హరికృష్ణ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది. బ్యాంకు పథకం ద్వారా పిఎం జెజెబివై పథకం కింద నమోదు చేసుకున్న మోచర్ల మణి ప్రసాద్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడంతో నామిని అయిన అతని భార్య సుభాషిణికి బ్యాంకు ద్వారా వారి ఖాతాకు నగదును జమ చేసినట్లు తెలిపారు. అందుకు సంబంధించిన చెక్కును సమావేశంలో క్లస్టర్ కో-ఆర్డినేటర్ హరికృష్ణ చేతుల మీదుగా బాధితులకు అందించారు. బ్యాంకుల ద్వారా ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ తీసుకుంటే పొరపాటున ఏదైనా జరిగి మృతి చెందితే వారి కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు 18 నుంచి 70 సంవత్సరాల వారికి రూ.20లు చెల్లింపుతో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, 18 నుంచి 50 లోపు వారికి రూ.436 రూపాయలతో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాలు తీసుకు వచ్చిందని తెలిపారు. దీని ద్వారా వారి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు బీమా లభిస్తుం దన్నారు. అటల్ పెన్షన్ యోజన, ఆర్‌డి, ఎఫ్‌డి, ఎన్‌పిఎస్ వాత్సల్య , సుకన్య సమృద్ధి యోజన వంటి విలువైన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పుల్లంపేట సిఎఫ్‌ఎల్ కౌన్సిలర్ మహేష్, ఓబులవారిపల్లి కౌన్సిలర్లు ప్రతాప్, శ్రీహరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చేతుల శుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని దలవాయిపల్లి ఆదర్శ పాఠశాలలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతుల ద్వారానే అనేక వ్యాధులకు శరీరంలోకి వస్తాయని అన్నారు. చేతులను తరచుగా శుభ్రంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. చేతులు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరి చేరవని చేతులు శుభ్రం చేయడంలో వివిధ దశలను చక్కగా వివరించడమే కాక, విద్యార్థులతో ఎలా శుభ్రం చేసుకోవాలో చేసి చూపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా అథ్లెటిక్స్ పోటీలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు రెండో రోజు ఉత్సాహంగా జరిగాయి. జడ్పీ హైస్కూల్ తెలుగు ప్రధానోపాధ్యాయులు అంజాద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ పోటీలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, క్రీడల్లో తమ సత్తా చాటారు. రెండవ రోజు నిర్వహించిన అథ్లెటిక్స్ లో బాలుర సీనియర్ విభాగం 100 మీటర్ల పరుగు పందెంలో ఎస్.సంతోష్ నిమ్మనపల్లి, దినేష్ బాలినాయనపల్లి, బాలికల విభాగంలో ఏం రెడ్డి రాణి నిమ్మనపల్లి, పి.రాజేశ్వరి నిమ్మనపల్లి జడ్‌పి హైస్కూల్ కు చెందిన విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచారు.

200 మీటర్ల పరుగు పందెంలో : బాలుర విభాగంలో ఎస్.సంతోష్ నిమ్మనపల్లి, దినేష్ బాలినాయనపల్లి జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచారు. జూనియర్ బాలుర 200 మీటర్ల పరుగు పందెంలో : ఎస్.పూర్ణ ప్రణవ్ (కేశవరెడ్డి), ఎస్.జయసింహ నిమ్మనపల్లి మొదటి రెండు స్థానం కైవసం చేసుకున్నారు.

సీనియర్ బాలికల షాట్ పుట్ విభాగంలో: ఎస్.రచన నిమ్మనపల్లి, ఆర్.మాధురి కొమ్మిరెడ్డిగారిపల్లి మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. బాలికలు జూనియర్ లాంగ్ జంప్ విభాగంలో : సి.మిత్ర నిమ్మనపల్లి, కే.హర్షిత, బాలికల సీనియర్ లాంగ్ జంప్ విభాగంలో: కే.రాజేశ్వరి నిమ్మనపల్లి, ఆర్.మాధురి కొమ్మిరెడ్డిగారిపల్లి జడ్పీ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు మొదట స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు. విజేతగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసామన్నారు. త్వరలోనే నియోజకవర్గ స్థాయిలో జరిగే పాఠశాలల క్రీడా పోటీలలో మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. క్రీడా పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యాయామ ఉపాధ్యాయులు శారద, శ్రీనివాసులు, మణి, తదితరులు వ్యవహరించారు.

వర్షపు నీటితో నిండిన ప్రభుత్వ కార్యాలయాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి :మండలంలో కుండపోత వర్షం కురిసింది. ఎంపిడిఒ కార్యాలయం, పాత కళాశాల మైదానం, ప్రభుత్వాసుపత్రి ఎదుట వర్షపు నీరు నిలిచి చెరు వులను తలపించాయి. ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులు, వైద్యులు, సిబ్బంది, సమస్యలపై ఎంపిడిఒ కార్యాలయానికి వచ్చిన ప్రజలు, అధికారులు ఇబ్బందులు పడ్డారు. భవిష్యత్తులో వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు.

బాల్యం నుంచే క్రమశిక్షణ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

పిల్లల్లో బాల్యం నుంచే క్రమశిక్షణ, సేవాభావం, ధైర్య సాహసాలు పెంపొందిం చుకోవా లని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బలకవారిపల్లి లో ఆజాద్ స్కౌట్ ట్రూప్ అనే కొత్త యూనిట్‌ను స్కూల్ స్కౌట్ మాస్టర్, జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నూతన ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి హాజరైన నరసింహారెడ్డి స్కౌట్ ప్రాముఖ్యతను గురించి వివరిం చారు. కార్యక్రమంలో ఎంఇఒలు త్యాగరాజు, సుబ్బారాయుడు, స్టేట్ స్కౌట్ ట్రైన్డ్ టీచర్స్ ఉమాపతి పాల్గొన్నారు.

రైతులకు అవసరమైన యూరియాను అందిస్తాం

ప్రజాశక్తి నిమ్మనపల్లె

మండలంలోని రైతులకు అవసరమైన యూరియాను అందిస్తున్నామని ఎంపిడిఒ రమేష్‌బాబు పేర్కొన్నారు. గురువారం తవళం గ్రామంలో జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన డిప్యూటీ ఎంపిడిఒ బాలరాజుతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను మండల వ్యాప్తంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రైతులకు సుమారు 3700 బస్తాలకు పైగా యూరియాను అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. అవసరమైన యూరియాను మండల వ్యవసాయ అధికారులతో చర్చించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు. యూరియా కోసం ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇప్పటికే దాదాపు రైతులందరికీ సరిపడ యూరియాను సరఫరా చేశామన్నారు. ప్రతి రైతు కూడా పంటలకు తగిన మోతాదులోనే ఎరువులను వాడాలని సూచించారు. అధిక మోతాదులో ఎరువులను వాడటం వలన అది పంట దిగుబడిపై ప్రభావం చూపుతుందని, తద్వారా రైతు ఆశించిన పంట దిగుబడి లేక నష్టపోవడం జరుగుతుందన్నారు. యూరియాను కేవలం పంట ఎదుగుదలకు మాత్రమే ఉపయోగిం చాలన్నారు. యూరియా పంపిణీని నిరంతరం తనిఖీ చేస్తూ రైతులందరికీ అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌతమి, వ్యవసాయ సహాయకులు మధు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి రాజగోపాల్‌రెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మాజీ మంత్రి రెడ్డప్పగారి రాజగోపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గురువారం లక్కిరెడ్డిపల్లి రాజగోపాల్ రెడ్డి సతీమణి హేమలతమ్మ, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడు శ్రావణ్‌రాజ్‌రెడ్డి, కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాజగోపాల్‌రెడ్డి లక్కిరెడ్డిపల్లె నియోజ కవర్గంలో నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసే ప్రజలు మనలను పొందారని అన్నారు. 1983లో ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సమయంలో ముఖ్యపాత్ర పోషించి వెలుగల్లు ప్రాజెక్టు రూపకర్తగా నిలిచారని పేర్కొన్నారు. వృద్ధులకు 30 రూపాయలు పెన్షన్ పథకాన్ని రాజగోపాల్ రెడ్డి రామారావు దృష్టికి తీసుకెళ్లి వృద్ధులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. రాష్ట్రంలో రెండు పర్యాయాలు మంత్రి పదవి చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో నాగుల గుట్టపల్లి హరినాథ్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్‌లు కాలాడి ప్రభాకర్‌రెడ్డి, మద్దిరేవుల రమేష్‌రెడ్డి, రామాపురం, గాలివీడు చక్రాయపేట లక్కిరెడ్డిపల్లె మండలాలు చెందిన ఆర్‌ఆర్ అభిమానులు పాల్గొన్నారు. **రామాపురం :**రెడ్డెప్పగారి రాజగోపాల్‌రెడ్డి 12 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆర్‌ఆర్‌ఆర్ విగ్రహానికి ఆయన తనయుడు మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన రాయచోటి, లక్కిరెడ్డిపల్లి నియోజ వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గడికోట జనార్దన్‌రెడ్డి, జడ్‌పిటిసి మాసన వెంకటరమణ , లక్కడిపల్లె మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు నాగభూషణ్ రెడ్డి వెంకట్ రెడ్డి రామాంజులు ఆంజనేయులు మాజీ సర్పంచ్ రాజారెడ్డి వైసీపీ నాయకులు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి : డిఎఒ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు తప్పకుండా నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివనారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గుడ్డవారిపల్లె అనంతపురం గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వివరాలను సకాలంలో నమోదు చేయించుకోవాలని పంట వివరాలు సమగ్రంగా ఉండాల న్నారు. భవిష్యత్తులో పంటలు అంచనాలు సబ్సిడీలు, ప్రభుత్వ పథకాలు రైతులకు చేరతాయన్నారు. ఎపి సిఎంఎం పద్ధతిలో పంట సాగు చేస్తున్న రైతులను ఆయన ప్రోత్సహించారు. సహజ వ్యవసా యాన్ని అనుసరించడం ద్వారా పంటల ఉత్పాదికత పెరగడంతో పాటు ఖర్చులు తగ్గుతాయన్నారు. ప్యాడి లైన్ షోయింగ్ పద్ధతులు పాటించాలన్నారు. వరిలో మధ్య గాలి వెలుతురు సమానంగా ఉండే టట్లు చూడాలని, ఇలా ఉంటే దిగుబడులు బాగా వస్తాయని తెలిపారు. సహజ వ్యవసాయంలో సేంద్రి య ఎరువులు జీవామృతం తయారు చేసుకొని పంటలకు పిచికారి చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయఅధికారి రాజకు మారి, ఎఇఒ అనూష, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

పౌరసరఫరాలను మరింత సులభతరం చేస్తూ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ తపస్విని తెలిపారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను రేషన్ డీలర్లకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరసరఫరాలను మరింత సులభతరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా స్మార్ట్ కార్డుల విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్ డిటి సిరాజుద్దీన్, ఆర్‌ఐ రమేష్, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, విఆర్‌ఒలు, చౌక దుకాణ డీలర్లు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి-కలికిరి

మాదకద్రవ్యాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించి దూరంగా ఉండాలని సిఐ అనిల్ కుమార్ విద్యార్థిలకు సూచించారు. గురువారం యాంటీ డ్రగ్స్ పైన జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డ్రగ్స్, సోషల్ మీడియా, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వాడకం శారీరకంగా, మానసికంగా నాశనం చేస్తుందని, 'డ్రగ్స్ అంటే డెత్' అనే నినాదంతో చైతన్యం కల్పించారు. క్రికెట్ బెట్టింగ్, జూదం వంటి అలవాట్లు ఒకసారి మొదలైతే భవిష్యత్తును చీకటిలోకి నెడతాయని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ మోసాలు, బ్యాంకింగ్ ఫ్రాడ్లు, ఒటిపి, పాస్‌వర్డ్ షేరింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై హెచ్చరికలు చేశారు. తన వ్యక్తిగత సమాచారం తనకే పరిమితం అనే నినాదం విద్యార్థులకు తెలిపారు.ర్యాగింగ్, బాల్యవివాహాలు వంటి అంశాలు జీవితాన్ని నాశనం చేస్తాయనే విషయం విద్యార్థులకు వివరించారు. చిన్న తప్పిదం పెద్ద నష్టం అనే ఉదాహరణలతో నేరాల పరిణామాలను తెలిపారు. తప్పుడు సమాచారం పంచడం, వదంతులు వ్యాప్తి చేయడం చట్టపరంగా నేరం అని పోలీసులు గుర్తు చేశారు. సోషల్ మీడియాను విద్యా అభివృద్ధి, జ్ఞాన పెంపు కోసం మాత్రమే ఉపయోగించాలని సూచించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వాడకం ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాపాయమే కాక చట్టపరంగా శిక్షార్హం అని వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు, అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట


ఎంపీ మిథున్ కోసం ఎసిబి కోర్టు వద్ద ఎమ్మెల్యే, వైసిపినాయకులు

ఎపి లిక్కర్ స్కాం కేసు విచారణ నేపథ్యంలో విజయవాడ ఎసిబి కోర్టు వద్ద ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ దండాల రవిచంద్రా రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్.సీ ఈశ్వర్ రెడ్డి, మైనార్టీ లికార్యదర్శి, జిల్లా వక్ బోర్డు మాజీ చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లా, జిల్లా వైసిపి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు వేణుగోపాల్, నియోజకవర్గం మహిళా విభాగ అధ్యక్షురాలు దేవిరెడ్డి పద్మజారెడ్డి కలిశారు. లిక్కర్ స్కాంలో ఎంపీ మిథున్‌రెడ్డిపై అక్రమ కేసులు బనాయించారని, త్వరలోనే కేసుల నుంచి ఎంపీ కడిగిన ఆణిముత్యంలో బయటికి వస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు బిసి గురుకుల విద్యార్థులు

ప్రజాశక్తి-నందలూరు

మండలంలో గల మహాత్మ జ్యోతి భాపులే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినులు కడప స్పోర్ట్స్ స్కూల్, పులివెందులలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అండర్-19, అండర్-17 , అండర్-14 రగ్బీ పోటీలలో ఉత్తమ ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరి గురువారం నాడు మాట్లాడుతూ జి.గురు స్నేహలత (ఇంటర్మీడియట్), పి.లక్ష్మి స్పందన (పదవ తరగతి), వై.నవ్య శ్రీ (తొమ్మిదవ తరగతి) వై.మహిమ (తొమ్మిదవ తరగతి) రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థినులు క్రీడల్లో ఇలా రాణించటానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు కె.జి సునీతను, విద్యార్థినులను ప్రిన్సిపల్, సిబ్బంది, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

బీచ్ వాలీబాల్ పోటీలకు పాటూరు విద్యార్థులు

నందలూరు : వైఎస్‌ఆర్‌జిల్లా, కమలాపురం మండలం పెద్దచప్పలిలో జిల్లా స్థాయిలో జరిగిన బీచ్ వాలీబాల్ పోటీలలో టోర్నమెంట్ ఎంపికలో పాటూరు జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు యేసు ప్రియ, సంధ్య అనే విద్యార్థినిలు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవిలత తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యేలా విద్యార్థినులను తీర్చిదిద్దిన పీడీ సుస్మితా కృషి అభినందనీయమన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను అభినందించడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో తమ విద్యార్థులు రాణించాలని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఆకాంక్షించారు.


రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మహిళలకు మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి-కలికిరి

స్వస్థనారి శసక్త్ పరివార్ అభియాన్‌తో మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు మేడికుర్తి పిహెచ్‌సి వైద్యులు లక్ష్మీ ప్రసన్న అన్నారు. రెడ్డివారిపల్లి సచివాలయం పరిధిలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యాలయాన్ని లాంచనంగా స్థానిక రెడ్డివారి యోగేష్ రెడ్డి ప్రారంభించారు. పౌష్టికాహారం గర్భిణులకు పంపిణీ చేయడం, కేన్సర్ స్క్రీనింగ్, జీవన శైలిలో మార్పులు పై అవగాహనా సదస్సు, వ్యాధి నిరోధక టీకాలు, ప్రధాన మంత్రి ఆరోగ్య బీమా కార్డుల నమోదు, సికెల్ సెల్ పరీక్షలు, కిశోర బాలికలు నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ శాంతి, అంగన్వాడీ పర్యవేక్షకులు అరుంధతి, ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, గిరిజమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

శివశంకర్ కుటుంబానికి 'గడికోట' పరామర్శ

ప్రజాశక్తి-రామాపురం : జిల్లా ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు, వైసిపి ఎస్‌సి విభాగం మండల నాయకుడు సగినాల శివశంకర్ తండ్రిని కోల్పోవడం చాలా బాధాకరమని వైసిపి ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిట్లూరు దళితవాడలో గురువారం శివశంకర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట లక్కిరెడ్డిపల్లి ఎంపిపి మదిరేవుల సుదర్శన్ రెడ్డి, జడ్‌పిటిసి మాసన వెంకటరమణ, సర్పంచ్ రామాంజులు, వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి సూరంవెంకట సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

పొదుపు నిధులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-వీరబల్లి : పొదుపు నిధులు డ్వాక్రా సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఎపిఎం ఖాదర్‌వలి పేర్కొన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో వీరబల్లి గ్రామ సమాఖ్య 2 కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు పొదుపునిధులను సద్వినియోగం చేసుకోవడం వల్ల సంఘ నిధి పెరుగుతుందన్నారు. ప్రతినెల సమావేశాలు ఏర్పాటు చేసుకొని పొదుపులు, అప్పులు, పుస్తక నిర్వహణ జరుపుకోవాలన్నారు. పొదుపు బ్యాంకు ఖాతాలో ఉండడం వల్ల ప్రయోజనం ఉండదని, సభ్యుల అవసరాలకు రుణంగా ఇవ్వడం వల్ల సభ్యుల అవసరాలు తీరడంతో పాటు వడ్డీ వస్తుందన్నారు. సంఘం కార్యక్రమాలలో సభ్యులందరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో సిసి నాగేంద్ర, విఒఎ కవిత సమాఖ్య అధ్యక్షురాలు సుధారాణి, కార్యదర్శి నాసిరీన్, కోశాధికారి ఇంద్రావతి సభ్యులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

మద్యం మత్తులో కసాయిగా మారిన తల్లి

- పిల్లలపై విచక్షణారహితంగా దాడి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మద్యం మత్తులో కన్న తల్లి పేగు తెంచుకు పుట్టిన పిల్లలపై కసాయిలా ప్రవర్తిస్తోంది. మద్యానికి బానిసై ప్రతి రోజు నరకం చూపిస్తోంది. విసిగి పోయిన చిన్నారులు తల్లిని, తనకి మద్యం సరఫరా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి కథనం మేరకు.. మదనపల్లె పట్టణం బాలాజీ నగర్ కు చెందిన లక్ష్మన్న, వాణి దంపతులకు పదవ తరగతి చదివే కిరణ్ కుమార్, ఏడవ తరగతి చదివే రుషి ఇద్దరు సంతానం. వీరు ఇరువురూ స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. గత కొంత కాలం క్రితం లక్ష్మన్న ఓ యాక్సిడెంట్ కేసులో జైలుకు వెళ్లడంతో స్థానికంగా ఉండే ఆటో డ్రైవర్ రెడ్డి అనే వ్యక్తితో వాణి సన్నిహితంగా ఉంటూ అతనితో కలిసి మద్యం తాగుతూ ఇంటికి వచ్చి పిల్లలను విచక్షణా రహితంగా కొట్టడం పరిపాటిగా మారిందన్నారు. బుధవారం రాత్రి ఫుల్‌గా మద్యం సేవించి పిల్లలపై దాడి చేస్తుండటంతో అడ్డొచ్చిన వాణి తల్లి అనసూయను సైతం చితకబాదింది. దెబ్బలు తాళలేని చిన్నారులు ఇంటినుండీ భయంతో బయటికి పరుగులు తీశారని తెలెఇపారు. అదే వీధిలోని మారెమ్మ గుడి వద్ద మాలలో ఉన్న ప్రదీప్, మోహన్ రాజ్ అడ్డుకోగా వాణి వారిపైకి కూడా యత్నించి మాలలు సైతం తెంపేసిందన్నారు. వారు పిల్లలను వారి అమ్మమ్మను ఆస్పత్రికి తరలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండో పట్టణ పోలీసులు విచారిస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ప్రజాశక్తి-కలకడ: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు..వాల్మీకిపురం మండలం దయ్యాలబండకు చెందిన వెంకటరమణ భార్య శోభారాణి(42) తన బంధువు ద్విచక్ర వాహనంలో ఈనెల 14న కలకడ నుండి వాల్మీకిపురంకు పోతూ మండలంలోని కదిరాయచెరువు పంచాయతీ కదిరాయచెరువు సమీపంలో ఉన్న కలకడ-గుర్రంకొండ రహదారిలో వేయబడిన స్పీడ్ బ్రేకర్ వద్ద ద్విచక్ర వాహనంలో వెనుక కూర్చొని ఉన్న శోభారాణి వాహనం అదుపుతప్పి క్రింద పడిందన్నారు.ప్రమాదంలో ఆమెకు ముఖానికి తలకు బలమైన రక్త గాయాలై గాయపడినట్లు తెలిపారు. ఆమెను చికిత్స నిమిత్తం తిరుపతి రూయా వైద్యశాలకు తరలించి వైద్య సేవలు అందిస్తుండగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి సోదరుడు శబరిష్ ఇచ్చిన ఫిర్యా దు మేరకు హెడ్ కానిస్టేబుల్ కంబళ్ల రమేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

309 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-పుల్లంపేట : మండల పరిధిలోని జాగువారిపల్లి గ్రామ పొలంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన లారీ ప్రభుత్వ ప్రజా పంపిణీకి చెందిన 309 బస్తాల రేషన్ బియ్యంను పుల్లంపేట తహశీల్దార్ పుల్లారెడ్డి ఆదేశాల మేరకు పట్టుకున్నట్లు కోడూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి తెలిపారు.ఒక్కొక్క బస్తా సుమారు 50 కేజీలు మొత్తం 15.45 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. లారీ డ్రైవర్ బీదర్ జిల్లా వంగూరు గ్రామం క్రాంతి కుమార్‌గా గుర్తించామని చెప్పారు. ఈ పిడిఎస్ బియ్యాన్ని భద్రత నిమిత్తం పై అధికారుల ఉత్తర్వుల మేరకు రాజంపేట స్టాక్ పాయింట్ వారికి అప్పగించినట్లు తెలిపారు. అనంతరం లారీని జప్తు చేసి కేసు నమోదు చేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను కోరినట్లు తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

-16 ద్విచక్ర వాహనాలు స్వాధీనం..రూ.55 వేలు నగదు సీజ్

ప్రజాశక్తి-మదనపల్లె అప్పల్

పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో 16 ద్విచక్ర వాహనాలు, 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని ఆరుగురిని అరెస్టు చేసి, రూ.55 నగదు సీజ్ చేశారు. అరెస్టుకు సంబంధించి గురువారం డిఎస్‌పి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మహేంద్ర మాట్లాడుతూ పట్టణం సమీపంలోని చౌడేపల్లె మండలం, బోయకొండ అటవీ ప్రాంతంలో జోరుగా పేకాట జరుగుతున్నట్లు పక్కా సమాచారం వచ్చిందన్నారు. ఎస్‌ఐ అన్సర్, రహీంబాషా సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పేకాట స్థావరంపై మెరుపు దాడి చేశారన్నారు. ఈ దాడిలో పలువురు పరారు కాగా ఆరుగురు మంది పట్టుబడ్డారని తెలిపారు. ఆ ప్రాంతంలో 16 ద్విచక్ర వాహనాలు, 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, రూ. 55 వేల నగదును సీజ్ చేశామన్నారు. ఈ దాడిలో మదనపల్లె కు చెందిన శ్రీనివాసులు, శ్రీరాములు, పుంగనూరుకు చెందిన అక్కులప్ప, రెడ్డెప్పనాయక్, హరి, కలికిరి కి చెందిన వెంకటరమణ పట్టుబడగా, వారిని అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నామని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, పేకాట, కోడిపందాలు తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైలు కింద పడి యువకుడి మృతి

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవ పల్లె గ్రామానికి చెందిన కాశి గారి జయసింహ(26) అనే యువకుడు గురువారం సాయంత్రం రైలు కిందపడి మృతి చెందాడు.మృతుని బంధువుల కథనం మేరకు కాశిగారి పెంచలయ్య, సరస్వతి దంపతుల మొదటి కుమారుడు జయసింహ కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. ఉపాధి నిమిత్తం బెంగళూరు వెళ్లి మూడు రోజుల క్రితం సొంత గ్రామానికి వచ్చిన యువకుడు ప్రమా దవశాత్తు రైలు కింద పడి మృతి చెందడంతో ఆ తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగిపోయారు. ఈ సంఘటనపై జిఆర్‌పి పోలీసులు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని కడప రిమ్స్ తరలించారు.

మహారాజశ్రీ రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (జూనియర్ డివిజన్)

O.S.No :145/2022

ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, S/o.ఆకేపాటి మారారెడ్డి @ ఆకేపాటి రామరెడ్డి, వయస్సు 65 సం., హిందూ, భూజీవనం, Rtd ఉద్యోగి, నివాసం : జెట్టివారి పల్లి గ్రామం, పెనగలూరు మండలం, అన్నమయ్య జిల్లా. ...వాది

V/s

నూకా ఆదినారాయణ రెడ్డి మరణించినందున అతని వారసులు నూక వినూత్న ఏ ఈగ వినూత్న W/o ఈగ మహేశ్వర్ రెడ్డి. MBBS., (D/O late నూక ఆదినారాయణ రెడ్డి), వయస్సు 27 సం., హిందూ, హౌస్ వైఫ్, నివాసం : పోరుమామిళ్ల రోడ్డు, బద్వేలు మండలం, ysr కడప జిల్లా. ...ప్రతివాది నెం.2

పై నంబరు కేసులో వాది మీపై పై తెలిపిన కేసును నూక ఆదినారాయణ రెడ్డి మరణించినందున ప్రతివాది నెంబర్.2 అను మీపైన, మరో ఇద్దరి పైన తనకు చనిపోయిన ఆదినారాయణ రెడ్డి ఇవ్వవలసిన ప్రామిసరీ నోట్ల డబ్బులు వసూలు కోసం చనిపోయిన మీ తండ్రి నూక ఆదినారాయణ రెడ్డి యొక్క డెత్ బెనిఫిట్స్ మరియు అతని ఎస్టేట్ నుండి నుండి ఈ కేసు లోని ప్రామిషరీ నోటు బాకీ వసూలు నిమిత్తం పై కోర్టులో వేసియున్నారు. కావున మీరు పైకోర్టుకు 25.09.2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేనంతట పై కేసును మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

//By order of the Court//
KOSURU SURENDRA BABU, M.Com. Bl.,
Advocate,
Rajampet- 516115,
Mobile : 98485 18220

మహారాజశ్రీ గౌరవ సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్) రాజంపేట

I. A.No : 47/2025 in O.S.No : 25/2025

కంబయ్యాగారి లక్ష్మయ్య, తండ్రి లేటు తిరుపాలు, డోర్ నెంబర్ : 5/88-బి, భువనగిరి పల్లె గ్రామం, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా. ...వాది

V/s

పబ్బతి నాగేంద్ర వరప్రసాద్, తండ్రి సుబ్బరాయుడు, డోర్ నెంబర్: 4/251-a, వై.బి.యన్.పల్లె, బి.ఎస్.హాల్ దగ్గర, రాజంపేట టౌన్ మరియు మండలం, అన్నమయ్య జిల్లా. ...ప్రతివాది

వాది మీ పై ప్రొనోటు బాకీ నిమిత్తం అటాచ్మెంట్ కోరుతూ I.A.No.47/2025 గౌరవ రాజశ్రీ వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు విషయమై మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల మీరుగాని, మీ వకీలు గారి ద్వారా గాని 25.09.2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు గౌరవ రాజశ్రీ వారి కోర్టులో హాజరై మనవి చేసుకొనవలయును. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడునని తెలపడమైనది.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
పాటూరు భరత్ కుమార్ రెడ్డి
వాదిపరం వకీలు
రాజంపేట.

మహారాజశ్రీ గౌరవ సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్) రాజంపేట

I. A.No : 47/2025 in O.S.No : 25/2025

కంబయ్యాగారి లక్ష్మయ్య, తండ్రి లేటు తిరుపాలు, డోర్ నెంబర్ : 5/88-బి, భువనగిరి పల్లె గ్రామం, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా. ...వాది

V/s

పబ్బతి నాగేంద్ర వరప్రసాద్, తండ్రి సుబ్బరాయుడు, డోర్ నెంబర్: 4/251-a, వై.బి.యన్.పల్లె, బి.ఎస్.హాల్ దగ్గర, రాజంపేట టౌన్ మరియు మండలం, అన్నమయ్య జిల్లా. ...ప్రతివాది

వాది మీ పై ప్రొనోటు బాకీ నిమిత్తం అటాచ్మెంట్ కోరుతూ I.A.No.47/2025 గౌరవ రాజశ్రీ వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు విషయమై మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల మీరుగాని, మీ వకీలు గారి ద్వారా గాని 25.09.2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు గౌరవ రాజశ్రీ వారి కోర్టులో హాజరై మనవి చేసుకొనవలయును. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడునని తెలపడమైనది.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
పాటూరు భరత్ కుమార్ రెడ్డి
వాదిపరం వకీలు
రాజంపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు(సీనియర్ డివిజన్) రాజంపేట

E.A. No. 39/2025 IN E.P. No. 108/2012 IN O.S.No. 158/2010

నాగా తిమ్మారెడ్డి వయస్సు 61 సం, S/o. పుల్లారెడ్డి, హిందూ, వ్యవసాయం, D.No.3/76, పుల్లంపేట (P), (M), అన్నమయ్య జిల్లా. ...పిటిషనర్/D.Hr.

V/s

బోరెడ్డి రామ కృష్ణయ్య, వయస్సు 63 సం, S/o. గంగిరెడ్డి, హిందూ, రిటైర్డ్ ఇన్ వెటర్నరీ డిపార్ట్మెంట్, ఎం.పీ.పీ స్కూల్ దగ్గర, అనంతం పల్లి, పుల్లంపేట (M), అన్నమయ్య జిల్లా. ...రెస్పాండెంట్/J.Dr.

నోటీసు

పై పిటిషనర్ నీపై దాఖలు చేసిన పై పిటిషన్ పై నీకేమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల 09.10.2025 వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట నీ పరోక్షముందు తీర్మానించబడును

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//
ఎస్.రవీంద్ర
పిటీనర్/D.Hr, అడ్వకేట్,
రాజంపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు(సీనియర్ డివిజన్) రాజంపేట

E.A. No. 40/2025 IN E.P. No. 108/2012 IN O.S.No. 158/2010

నాగా తిమ్మారెడ్డి వయస్సు 61 సం, S/o. పుల్లారెడ్డి, హిందూ, వ్యవసాయం, D.No.3/76, పుల్లంపేట (P), (M), అన్నమయ్య జిల్లా. ...పిటిషనర్/D.Hr.

V/s

బోరెడ్డి రామ కృష్ణయ్య, వయస్సు 63 సం, S/o. గంగిరెడ్డి, హిందూ, రిటైర్డ్ ఇన్ వెటర్నరీ డిపార్ట్మెంట్, ఎం.పీ.పీ స్కూల్ దగ్గర, అనంతం పల్లి, పుల్లంపేట (M), అన్నమయ్య జిల్లా. ...రెస్పాండెంట్/J.Dr.

నోటీసు

పై పిటిషనర్ నీపై దాఖలు చేసిన పై పిటిషన్ పై నీకేమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల 09.10.2025 వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట నీ పరోక్షముందు తీర్మానించబడును

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//
ఎస్.రవీంద్ర
పిటీనర్/D.Hr, అడ్వకేట్,
రాజంపేట.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
45వ వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక
ఎడివిటి ఫీచర్ - రాయచోటి
శుక్రవారం 19-09-2025

అక్షర యజ్ఞంలో మరో అడుగు

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 1945లో దినపత్రికగా ఎదిగింది. ఈ గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 44 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై "ప్రతి అక్షరం ప్రజల పక్షం" నినాదంతో 45వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సమయం ఇది. పత్రిక ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 10 కేంద్రాల నుండి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం మున్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్ల



అద్దెభవనంలో సాగింది. అనంతరం రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మించిన సొంత భవనంలో 2020 నవంబరు 6వ తేదీ నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.





అక్షరాయుధ యోధుడు మోటూరు హనుమంతరావు

మోటూరు హనుమంతరావు విప్లవ జీవితంలో విలక్షణ వ్యక్తిత్వాంశాలూ మదిలో మెదులుతాయి. ప్రజాశక్తి స్థాపన, పరిరక్షణ, నిర్వహణ, విస్తరణ అన్నింటితో ఆయనది అవినాభావ సంబంధం. ఆయన ప్రజాశక్తికి పర్యాయపదం. అక్షరాలను ఆయుధంగా చేసుకున్నారు. సమాజంలోని సమస్యల పొట్టచీల్చి ప్రజాకోణాన్ని ఆవిష్కరించారు. సంపాదకుడుగానూ సారథిగానూ సుదీర్ఘకాలం పాటు ఆయన ఈ పత్రికకు ఆద్యుడూ బాధ్యుడూ కూడా.

1917లో గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా వెల్లటూరులో పేద రైతు కుటుంబంలో పుట్టిన ఎంహెచ్ పాఠశాల దశలోనే స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని అందిపుచ్చుకున్నారు. 1930 నుంచే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడం ప్రారంభించారు. విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్రధారి. 1943లోనే గుంటూరు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి అయ్యారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేక స్థానం ఆక్రమించిన ఆ ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్రధారి అయ్యారు. కొరటాల సత్యనారాయణతో సహా ఎందరికో పార్టీ సభ్యత్వం ఇచ్చారు. కళా సాహిత్యాల పట్ల ప్రత్యేకాసక్తి గల ఎంహెచ్ ప్రజానాట్యమండలికి మార్గదర్శకుడుగా ప్రజా కళా సృజనకు దోహద పడ్డారు. శ్రీశ్రీ మొదలుకొని నిన్నమొన్నటి యువ రచయితల వరకూ ఎందరితోనో ఆయనకు అనుబంధముంది. జమున మొదలుకొని శారద వరకూ గుమ్మడి నుంచి మాదాల రంగారావు వరకూ భిన్నతరాల నటీనటులు ఆయనకు సుపరిచితులే. వాస్తవానికి ఆయనలో ఆఖరి వరకూ కనిపించని కళాకారుడుండేవాడు. దిగంబర కవిత్వం నిరసన పేరుతో సభ్యతా ప్రమాణాలను కూడా తోసిపుచ్చే కసిత్వంగా తయారై తర్వాత విరసంలోకి పయనం కట్టినప్పుడు జరిగిన చర్చలో ఆయన పాత్ర చాలా కీలకమైంది. సాహిత్యోద్యమంపై మార్క్సిస్టు అవగాహన పేరుతో ఆయన రాసిన పుస్తకం చాలా విలువైంది.

1948లో అవిభక్త కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడుగా ఎన్నికైన ఎంహెచ్ అనేక కీలకమైన తీర్మానాలూ, నివేదికలూ, పత్రాల రూపకల్పనలో ముఖ్య పాత్రవహించారు. నిర్బంధాల, నిషేధాల మధ్య రహస్యంగా పనిచేస్తూ వీర తెలంగాణా సాయుధ పోరాటానికి సహాయ మందించారు.అప్పటి ప్రజాశక్తి పత్రిక ప్రభుత్వ దాడిలో ధ్వంసమైన తర్వాత 'జనత' పత్రిక తీసుకురావడానికి తొలి సన్నాహాలు చేశారు. ఇంతలోనే 1949 మేలో అరెస్టయ్యారు. నరక కూపాలుగా రాక్షసత్వ కేంద్రాలుగా వున్న నాటి జైళ్లలో కూడా వీరోచిత పోరాటాలలో పాల్గొని అమరులైన వారి సరసనే ఆయనా వున్నారు. 1952లో విడుదలైన వెంటనే రేపల్లె నియోజక వర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు పోటీ చేసి అప్పటి రాష్ట్ర మంత్రి కల్లూరి చంద్ర మౌళిపై విజయం సాధించారు. విశాలాంధ్ర కోసం అనేక కరపత్రాలు, పుస్తకాలు రాశారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభలో ఉప నాయకులుగానూ బాధ్యతలు నిర్వహించారు. అప్పట్లో హోరాహోరీగా జరిగిన ఎన్నికల పోరాటంలోనూ, తర్వాత కూడా పార్టీ ప్రచారానికి శక్తివంతమైన ప్రచారాయుధాలందించారు. సమైక్య రాష్ట్ర సాధనకై పోరాడుతున్న నాటి సందర్భానికి తగినట్టు 'విశాలాంధ్ర' పత్రికను ప్రారంభించగా 1953 జూన్‌లో ఆయన సంపాదకుడుగా ఎన్నికయ్యారు. నాటి నుంచి అర్థశతాబ్ది పాటు వెలువడిన పార్టీ పత్రికలన్నింటిలోనూ ఆయన ప్రత్యక్ష పాత్ర వుంది. కారాగారంలో వున్నా రహస్య జీవితంలో వున్నా శాసనసభ్యునిగా వున్నా పార్టీ కార్యదర్శిగా వున్నా విశాలాంధ్ర, జనశక్తి, ప్రజాశక్తి దిన, వార పత్రికలన్నింటికీ ఆయన జీవనాడి అయ్యారు. రాజకీయ విధానాన్ని సూటిగా వివరించడంలోనూ, కమ్యూనిస్టులపై దుష్ప్రచారాలను శక్తివంతంగా తిప్పికొట్టడంలోనూ ఆయనది ఒక గొప్ప వరవడి.

యాభయ్యవ దశకంలో కమ్యూనిస్టులపై కాంగ్రెస్ అనేక నీచాతినీచమైన దాడులకు దిగినప్పుడు దాన్ని అక్షరాయుధాలతో వమ్ము చేయడంలో ఎంహెచ్ పాత్ర మరపురానిది. విశ్వవిద్యాలయాల్లో చదువుకోకపోయినా కుటుంబానికి కూడా పాండిత్య నేపథ్యం లేకపోయినా స్వయం కృషితోనే ఆయన భాషా పాటవం పెంచుకున్నారు. జనంలోంచి వచ్చిన మనిషి గనక మాటకు వుండే తూకం ఆయనకు బాగా తెలుసు. అంతకుముందు మద్దుకూరి చంద్రం కూడా సంపాదకుడుగా సులభ శైలిలో రాస్తాడని పేరున్నా ఎంహెచ్ రాజకీయ వాదోపవాదాలలో నిశితమైన వినూత్న శైలి ప్రవేశపెట్టారు. దానికి ప్రాణం వర్గ చైతన్యం కాగా దాని శక్తి రాజకీయ విధానం. మహాకవి శ్రీశ్రీ కవిత్వంలో తెలుగు భాషను పోరాట భాషగా చేస్తే ఎంహెచ్ కలం రాజకీయ వర్గ చైతన్య భరితమైన భావజాలానికి పద సంపదను సమకూర్చింది. మార్క్సిస్టు మేధావులు పండితులూ అనేక మంది వుండొచ్చు. కాని ఆ భాషను సిద్ధాంత రాజకీయ ప్రచారానికి శక్తిమంతంగా వాడుకోదగిన వారు తక్కువే. ఈ విషయంలో ఎంహెచ్, మాకినేని బసవపున్నయ్య అగ్రగణ్యులు. గ్రామీణ జీవితంలోని సహజ భాషను ప్రాచీన శతకాలు, అధునిక సాహిత్యాలలోని భాషా ప్రయోగాలనూ మేళవించారు. దానికి ఆధునికాంగ్ల పోకడలను కలగలిపారు. అన్నిటినీ మించి మార్క్సిస్టు భావజాలాన్ని మేళవించారు. ఈ ప్రయోగాలతో వారు అతి శక్తివంతమైన రాజకీయ భాషను వాడుకలోకి తెచ్చారు. 'తీరు తెన్నులు' పేరుతో ఎంహెచ్ విశాలాంధ్రలో నిర్వహించిన శీర్షిక అప్పట్లో ప్రసిద్ధం. దారీ తెన్నూ అన్న మాట అంతకుముందు ఎక్కువగా వుంటే దాన్ని తీరు తెన్నులుగా ఆయన వాడుకలోకి తెచ్చిన మాటకు మొదట భాషావేత్తలు అభ్యంతరాలు పెట్టారు గాని ఆచరణలో అదే నిలబడిపోయింది.

విశాలాంధ్ర తర్వాత జనశక్తి కాలంలోనూ ఎంహెచ్ కలం పదునైన రచనలే అందించింది. రాష్ట్రంలో సిపిఎంకు ఆయన తొలి కార్యదర్శిగా ఎన్నికై



పద్దెనిమిది సంవత్సరాలు ఆ బాధ్యతలు నిర్వహించారు. ఈ కాలంలోనే నగ్జలైట్ విచ్ఛిన్నాన్ని సైద్ధాంతికం గానూ నిర్మాణ పరంగానూ ఎదుర్కొని పార్టీని కంటికి రెప్పలా కాపాడేందుకు అగ్రగామిగా నిలిచారు. వాస్తవానికి 1964, 1968 రెండు సందర్భాల్లోనూ రాష్ట్రంలో సిపిఎం పునాదిని పరిరక్షించడంలోనూ, రాజకీయ వైఖరిని చాటిచెప్పడంలోనూ ఆయనదే ప్రథమ పాత్ర. ఈ పోరాట క్రమంలోనే ఆయన భాష పదునెక్కింది. వర్గ నైశిత్యం ఇనుమడించింది. కమ్యూనిస్టు ఉద్యమంలో మితవాద అతివాదాలకు ఎడాపెడ ధోరణులని ఆయనే నామకరణం చేశారు. సూత్రబద్ధం, కంకణధారులుగా పనిచేయడం, నికరంగా నిలబడటం, సలాం గొట్టడం వంటి పదాలను ఆయన బాగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. పడికట్టు పదాలు, కమ్యూనిస్టు పరిభాష అని గేలి చేసే అనేకమంది దాని వెనక వుండే సిద్ధాంత బలాన్ని సహించలేకనే అలా మాట్లాడుతుంటారు. కాని మళ్లీ ఆ పదాలనే పట్టుకు వేళ్లాడుతుంటారు! పదాలమధ్య దీరాలివ్వడం ద్వారా అదనపు భావాన్ని స్ఫురింపజేయడం ఆయన విధానం. 'కష్టజీవుల కడుపు గొట్టడం ప్రజాస్వామ్యమూ, దాన్ని ప్రతిఘటించడం ఫాసిజమూనా?' అన్నప్పుడు వేరే వ్యాఖ్య లేకుండానే భావం చేరిపోతుంది. 'వీర తెలంగాణా యోధులు ఎత్తినవి తెల్ల జండాలు కాదు: ఎర్రజండాలు' వంటి శీర్షికలు రాజకీయంగా ఉర్రూతలూపేవి. 'సంక్షోభంలో సంక్రాంతి', 'యువతరానికి వెలుగుబాట సోషలిజం', 'కారు చీకటిలో కాంతిరేఖలు', 'విశాలాంధ్రలో విషాదఛాయలు' వంటి శీర్షికలన్నీ బాగా ఆకర్షించాయి.

1964, 1966లలో కూడా ఎంహెచ్ మళ్లీ జైలు జీవితం అనుభవించారు. 1975-77 మధ్య ఇందిరాగాంధీ ఎమర్జన్సీ కాలంలో కఠోరమైన రహస్య జీవితం గడిపారు. ఆయనను అరెస్టు చేసేందుకు అప్పటి జలగం వెంగళరావు ప్రభుత్వం వారంటు జారీచేసి ఇంటిగోడపై అతికించి కక్షగట్టి వ్యవహరించింది. వాటన్నిటి మధ్య అజ్ఞాత జీవితం గడుపుతూనే ఆయన అత్యవసర పరిస్థితిపై అక్షరాయుధాలు కురిపించారు. 'అంజి' అన్న చిన్నప్పటి పేరుతో ఇందిరా, సంజయ్‌ల నిరంకుశ పాలనను అపహాస్యం చేసే రచనలు చేశారు. సంజయ్ గాంధీని బాలభానుడని కాంగ్రెస్ నేతలు ఆకాశానికెత్తుతుంటే 'రాజు వెడలె' పేరుతో ఆయన వ్యంగ్య రచన చేస్తూ 'అయితే సాయింత్రం కనిపించడు కదా' అని ప్రశ్నించారు! సెన్సార్ నిబంధనలను ధిక్కరించి ప్రజాశక్తి వారపత్రిక వాటిని ప్రచురించడం అప్పట్లో పెద్ద సంచలనం. మరో వైపున ఆ కాలంలోనే సిపిఎం 'రావు' పేరుతో రాజకీయంగా ఉత్తేజం కలిగించే పలు రచనలతో పాటు రోజెన్ బర్గుల జీవిత కథను ధారావాహికంగా రాసి ప్రచురించారు. 1981 అఖిలపక్ష ఉద్యమం సందర్భంలోనూ అదేవిధంగా ఉత్తేజమిచ్చారు. అదే సంవత్సరం ప్రజాశక్తి దినపత్రిక పున: ప్రారంభమైనప్పుడు రాష్ట్రకార్యదర్శిగానూ, శాసనమండలి సభ్యుడుగానూ వుంటూనే పత్రికా బాధ్యతలు కూడా నిర్వహించాలని పార్టీ చేసిన నిర్ణయాన్ని శక్తివంచనలేకుండా అమలు జరిపారు.

ప్రజాశక్తి దినపత్రికను ప్రజలందరి పత్రికగా తీర్చిదిద్దే సందర్భంలో సమతుల్యత దెబ్బతినకుండా చూసేందుకు ఆయన ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. వాస్తవికత, వార్తా ప్రాధాన్యత, రాజకీయ దృష్టి ఏదీ దెబ్బతినకుండా సమాచారం అందించాలని తాపత్రయపడేవారు. 1984లో ఎన్‌టిఆర్‌ను నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటు పొడిచిన సందర్భంలో సాగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం నెలరోజులూ దానిపైనే సంపాదకీయాలు రాస్తూ వచ్చారు. మరో వైపున ఆ పోరాటంలో ఉపన్యాసకునిగానూ అన్ని చోట్లా పర్యటించారు. ఆయనెప్పుడూ ఈ ద్వంద్వ బాధ్యతా పోషణ చేస్తూనే వచ్చారు. మరీ ముఖ్యంగా పార్టీ కార్యకర్తలపై దాడులు, హత్యాకాండలు జరిగినప్పుడు హుటాహుటిన తరలివెళ్ళేవారు. అక్కడ దారుణాన్ని ఖండించి రావడంతో పాటు పత్రికలోనూ రాసేవారు. అందుకే ఆయన సవ్యసాచి. రాజీలేని వర్గ పటిమకు మారుపేరైన ఎంహెచ్, దివాళాకోరు ధోరణులను ఎప్పుడూ సహించేవారు కాదు. 'చచ్చిన చేప వాలున పడి కొట్టుకుపోతుంది. బతికిన చేప ఎదురీదుతుంది' అనేది ఆయన తరచూ చేసే ప్రయోగం. పార్టీపై దుష్ప్రచారం చేసేవారినుద్దేశించి 'గాజుకొంపల్లో కూచుని రాళ్లు రువ్వడం' అనేవారు(అద్దాల మేడలో అనకుండా గాజుకొంప అనడం ఆయన జీవద్భాషలో భాగం) 1986లో ఆయన రాజ్యసభకు ఎన్నికైనా పత్రిక బాధ్యతలను నిర్వహిస్తూ వచ్చారు. ఇంచుమించు అప్పుడే సోవియట్‌లో గోర్బచెవ్ నాయకత్వంలోకొచ్చాక ప్రవేశపెట్టిన దిగజారుడు విధానాలు ఆయనకు చాలా ఆగ్రహావేదనలు కలిగించాయి. వాటిని ఇక్కడ కొందరు ఆకాశానికెత్తుతుంటే ఆయన వాటి ప్రమాదకర పోకడలను గురించి హెచ్చరిస్తూ వచ్చారు. ధర్మరాజు జూదంలో ద్రౌపదితో సహా అన్నింటినీ పణంగా పెట్టినట్టు గోర్బచెవ్ సోషలిజానికే తిలోదకాలిస్తున్నాడని ముందుగా హెచ్చరించిన వారిలో ఆయన ముఖ్యులు. చివరకు 1991 ఆగష్టులో ఆ దేశమే విచ్ఛిన్నమైన తర్వాత కూడా సోషలిజం అజేయమని దృఢంగా ప్రకటించిన ధీమంతుడు ఎంహెచ్.

ప్రజాశక్తి సంపాదకుడు గానే గాక నిర్వాహక సంస్థ కన్వీనర్ గానూ ఎంహెచ్ దానికి సంబంధించిన ప్రతి చిన్న నిర్ణయం లోనూ భాగస్వామిగా వున్నారు. ఏదైనా లోతుగా పరిశీలించి అన్ని కోణాల నుంచీ ఆలోచించి అడుగు వేయడం తప్ప హడావుడి ఆయనకు తెలియదు. మధ్యలో కొంత కాలం చిక్కులెదుర్కొని పత్రిక నాలుగు పేజీలకు తగ్గినా మళ్లీ నిలదొక్కుకుని మరింత విస్తరణ దిశగా ప్రజాశక్తిని నడవడంలో పార్టీ, పత్రిక సహచరులతో పాటు ఆయన పాత్రా ప్రధానమైంది. రాజకీయ పత్రికలు నడపడం కష్టమన్న మాటను పూర్వపక్షం చేస్తూ ప్రజాశక్తి ఈ రోజు తొమ్మిది ఎడిషన్లుగా వెలువడుతున్నదంటే దీని వెనుక ఎంహెచ్ కృషి అమోఘం. పత్రికతో పాటు అందులో పనిచేసే సిబ్బందిని కన్నబిడ్డల్లా ప్రేమిస్తూ వారి కష్టసుఖాలకు ప్రతిస్పందిస్తూ ఆయన అందరికీ పెద్దదిక్కుగా నిలిచారు. మరోవైపున శ్రుతిమించిన స్వార్థంతో దిగజారిన వారిని అంతే గట్టిగా ఈసడించుకున్నారు.

ప్రజా జీవితంలో ప్రమాణాలకు ఆయన పెట్టింది పేరు. ఎన్ని బాధ్యతలు నిర్వహించినా వీసమెత్తు విమర్శలకు ఆస్కారమివ్వకుండా జీవితం గడిపారు. అందుకే ఆయన పట్ల కమ్యూనిస్టులే గాక అన్ని పార్టీల వారూ అమితమైన గౌరవం ప్రదర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోనేగాక దేశవ్యాపితంగానూ కమ్యూనిస్టు ఉద్యమాన్ని సరైన దిశలో నడపడానికి అంకితమైన అగ్రనేతలలో ఆయన ఒకరుగా నిలిచిపోయారు. 1943లో గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా మొదలైన ఆయన జీవన ప్రస్థానం అరవయ్యేళ్ల పాటు అదే బాటలో అంకితభావంతో నడిచి 1998లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యత్వం వరకూ సాగింది. ప్రజాశక్తి వ్యవస్థాపక సంపాదకుడైన ఎంహెచ్ దాని విస్తరణను కళ్లారా చూసి సంతోషించగలిగారు. ఆయన కుటుంబం యావత్తూ ముఖ్యంగా సతీమణి ఉదయంగారు, కుమార్తెలు డాక్టర్లు టాన్యా, ఉష, అల్లుళ్లు రంగారావు, సుధాకర్ తదితరులందరూ కమ్యూనిస్టు ఉద్యమ పథంలోనే కొనసాగారు. ప్రజాశక్తిని, ప్రజా ఉద్యమాన్ని కుటుంబంగా భావించిన ఎంహెచ్ నుంచి స్ఫూర్తి పొందిన వారంతా ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకుపోవడానికి దీక్షాబద్ధులై వున్నారు.

- తెలకపల్లి రవి.

రాములోరి సంపద ఎంతో....

ప్రజాశక్తి -రాజంపేట

భద్రాద్రిలో శ్రీరామచంద్ర ప్రభువుకు గుడికట్టించి, ఆభరణాలు చేయించి రామ దాసుగా ఖ్యాతినొందిన గోపన్న మాదిరి ఒంటి మిట్ట కోదండ రామాలయ పునరుద్ధరణ చేసి, వజ్రకిరీటాలు, బంగారు అభరణాలు, వాహ నాలు తయారు చేయించి కోట్లాది రూపాయల ఆస్తులు సేకరించి వాసుదాసుగా కీర్తినొందారు వావిలకొలను సుబ్బారావు. తెలుగు సాహి త్యంలో అనేక కీర్తిప్రతిష్టలను ఆయన సొంతం చేసుకున్నారు. శ్రీమద్‌వాల్మీకి రచించి ఒంటి మిట్ట శ్రీకోదండ రామస్వామికి అంకితమిచ్చిన సుబ్బారావుకు ఆంధ్రవాల్మీకి అనే బిరుదు వచ్చింది. ఒంటిమిట్టలోని శృంగిశైలంపై సుబ్బారావుకు గుడి నిర్మించి, విగ్రహం ఏర్పా టు చేసి నిత్యం పూజలు జరుపుతున్నారు. క్రీ.శ.1863 జనవరి 23న కడప జిల్లా జమ్మ లమడుగులో కనకాంబ, రామచంద్రరావు దంపతులకు జన్మించిన వావిలకొలను సుబ్బా రావు తన వివాహానంతరం ఘటికాచలవాసా నృసింహ కేశవా అనే శతకాన్ని రాస్తుండగా ఒకనాటి రాత్రి స్వప్నంలో సీతారాములు కనపడి ఇచ్చట నీవేమి చేయుచున్నావు. ఒంటిమిట్టకు రారాదా అని పిలిచారట. ఉదయాన్నే సుబ్బా రావు ఒంటి మిట్టకు బయలుదేరారు. 1906లో ఒంటిమిట్టలో, నివాసమేర్పరచున్న ఆయన తన సొంత ఆస్తిని అమ్మగా వచ్చిన 84 వేల రూపాయలను కోదండరామ సేవా సమాజానికి సమర్పించారు. అదే సమయంలో ఒంటిమిట్ట కోదండరామాలయం శిథిలా వస్థకు చేరింది. ఆ పరిస్థితుల్లో ఆంధ్ర వాల్మీకి కారణజన్ములుగా అవతరించి స్వామి ప్రేరణ తో ఒంటిమిట్టలోని వాసమేర్పచుకుని మరు గున పడిన ఈ మహా క్షేత్రాన్ని పునరుద్ధరించ డానికి అవిశ్రాంతంగా కృషిచేసి తన జీవితాన్నే ఫణంగా పెట్టారు. టెంకాయచిప్పచేత పట్టు కుని మన రాష్ట్రంతో పాటు తమిళనాడు రాష్ట్రంలో పాదయాత్ర చేస్తూ ఒంటిమిట్ట కోదండ రామునికి ఎనలేని భవనాలు, భూ ములు, వజ్ర కిరీటాలు, బంగారు అభరణాలు సమకూర్చిన మహనీయుడు సుబ్బారావు, నాడు ఆయన సంపాదించిన ఆస్తులు నేడు కోదండ రాముడిని కోటీశ్వరునిగా నిలిపాయి. ఆయన సంపాదించి రాములోరికి అర్పించిన ఆస్తులను క్లుప్తంగా అందిస్తున్నాం.

భూములు

కడప జిల్లా బద్వేలు తాలుకా లక్క వారిపల్లె లోని సర్వే నెంబరు 86లో 3.63 ఎకరాలు, 81లోని 2.35 ఎకరాలు, రాజం పేట తాలుకా చిట్వేలి మండలం తిమ్మాయ పురం అగ్రహారంలోని సర్వే నెంబర్‌లో 0.75 ఎకారలు, రాజంపేట తాలుకాలోని జిల్లేల మడంలో సర్వే నెంబర్ 833లో 0.10, సిద్దవటం తాలుకా ఒంటిమిట్టలోని సర్వే నెంబర్ 2088లో 22.45ఎకరాల భూములు న్నాయి. అలాగే రాజంపేట తాలుకాలోని నాగవరం సర్వేనెంబర్ 519-1లో 0.30 ఎకరాలు, 1.13 ఎకరాలు, పట్టానెంబర్ 201 సర్వే నెంబర్‌లో 159-3లో 1.63ఎకరాలు, 159-13లో ఒక ఎకరాలున్నాయి. నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలుకా తెలుగు రాయ వరంలో 154-1లో 0.47, 0.12, 189-9లో 0.17 ఎకరాలు, 8 ఎకరాలు, తెలుగు రాయవరంలోని సర్వే నేంబర్‌లో 132-2లో 0.62, 3.50 ఎకరాలు, గుంటూ రు జిల్లా బాపట్ల తాలుకా చెరుకుర్‌లోని 37-1 సర్వే నెంబర్‌లో 11.97 ఎకరాలు, ఒక ఎకరా , 37-2 సర్వే నెంబర్ 8 ఎకరా లు, తెనాలి తాలుకా నడిగడ్డ పాలంలోని 484-9 సర్వే నెంబర్‌లో 5.60 ఎకరాలు, వేల్‌పూర్‌లో 0.35 ఎకరాలు, నరసారావుపేట తాలుకా ఇర్లపాడులో 0.16ఎకరాల భూములు న్నాయి. అనంతపురం జిల్లా ధర్మవరంలోని 403 సర్వే నెంబర్‌లో రూ. 30 కోట్ల విలువ చేసే ఎకరా భూమి వుంది.

కబ్జాకు గురైన ఆస్తులు

ఒంటిమిట్ట కోదండ రామునికి సంబంధించి మొత్తం 194.78 ఎకరాల భూములున్నాయి. అందులో 40.47 ఎకరాల భూములను ఇళ్ల పాట్ల రూపంలో విక్రయించా రు. మారో 26 ఎకరాల దేవుని మాన్యం భూములను పనిపాటల వారు ఇనాము కింద అనుభవిస్తున్నారు. మరికొన్ని ఆలయ ఆధీనంలో వుండగా, 45.55 ఎకరాల భూముల కబ్జాకు గురయ్యాయి.

సీతా, రామ, లక్ష్మణ విగ్రహాలకు వున్న 3 బంగారుతో కూడిన వజ్ర కిరీటాలు కూడా మాయమయ్యాయి. ప్రస్తుతం వీటి స్థానంలో బంగారు పూత పూసిన రాగి కిరీటాలు బ్యాంకు లాకర్‌లో వున్నాయి. సీతమ్మతల్లికి 335 గ్రాముల బరువు కలిగిన 108 బంగారు కాసుల మాల వున్న అవి కూడా మాయమై నకిలీవి లాకర్‌లో వుంచి నట్లు సమాచారం. అలాగే సుబ్బారావు చేయిం చిన అనేక బంగారు ఆభరణాలు కూడా మా యమై నకిలీవున్నట్లు భక్తులు ఆరోపిస్తున్నారు.

ఆలయానికి చెందిన వెండి, ఇత్తడి వస్తువులతో పాటు ఇతర ఫర్నీచర్ కూడా చాలా మేర గల్లంతైంది. రాములోరి పేరున అనేక ప్రాంతాలలో వున్న పలు భవనాలు కూడా ఆక్రమణకు గురి కాగా, మరికొన్ని ఆల య ఆధీనంలో లేవు. అయితే వావిలకొలను సుబ్బారావు ఎంతో శ్రమకోర్చి కష్టపడి సమకూర్చిన ఆస్తులు అనేకం పరాధీనంలో వుండటం విచారకరం. ఇప్పటికైనా ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని పరుల గుప్పిట్లో వున్న ఆస్తులు స్వాధీనం చేసుకోవడంతో పాటు వజ్ర కిరీటా లు, బంగారు నగలు, భవనాలపై విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా వుంది.



భవనాలు

- ఒంటిమిట్టలోని శ్రీ రామకుటీరం
- శ్రీ కోదండరామాలయానికి చెందిన గ్రథాలయ భవనం
- ఒంటిమిట్టలోని వాల్మీకి ఆశ్రమం
- ఒంటిమిట్టలోని ఒక పెంకుటిళ్ళు
- ఒంటిమిట్టలోని ఒక బోదిళ్లు
- ఒంటిమిట్టలోని సిద్ధ ఆశ్రమము
- మద్రాసులోని ట్రిప్లికేన్‌లో శ్రీరామమందిరం
- కడప మోచంపేటలోని రామచంద్ర భవనం
- గుంటూరు జిల్లా సాతానుపల్లెలో వాసుదాస పూజా మందిరం
- గుంటూరు జిల్లా సాతానుపల్లెలో వాల్మీకి ఆశ్రమం
- గుంటూరు జిల్లా సాతానుపల్లెలోని శ్రీరామ కుటీరం
- తెనాలి తాలుకా నడిగడ్డపాలెంలో బోదిళ్లు
- తెనాలి తాలుకా నడిగడ్డపాలెంలో వాల్మీకి ఆశ్రయం
- తిరుమలకొండపై వున్న వంగూరి సీతారామయ్య ఇల్లు

ఆంధ్రవాల్మీకి సేకరించిన ఆస్తులివే...!

బంగారు అభరణాలు

- 27 ఎర్రరాళ్ళు; 54తెల్లరాళ్ళు, ఒక నీలంరాయి, వజ్రాలతో కూడిన బంగారు వజ్ర కిరీటం
- ఏడు ఎర్రరాళ్ళు, ఒక తెల్లరాయితో కలిపి 22 తులాలతో సీతాదేవికి బంగారు వజ్ర కిరీటం
- ఏడు ఎర్రరాళ్ళు, ఒక తెల్లరాయితో కలిపి 22.50 తులాలతో లక్ష్మణునికి ఒక బంగారు వజ్ర కిరీటం
- 2/13/32 తులాల ఎర్రరాళ్ళు బంగారుతాలి
- ఒక బంగారు తాళి, బంగారు తాడు.
- 7/5/8 తులాల ఒక బంగారు స్ట్రింగ్, ఒక పెద్ద బంగారు తాళి, బంగారు బిళ్ళలు
- 13-11/16 తులాల 18 బంగారు గుల్లకంటెలు
- 18-13/16 తులాల 30 తెల్లరాళ్లు, 8 ఎర్రరాళ్ళు, ఆకుపచ్చరాయి కలిగిన ఒక హారం
- 2-7/16 తులాల ఎర్రరాళ్ల కలిగిన 2 బంగారు చైన్లు
- 3-9/13 తులాల ఒక ఎరుపు రాయి, 20 చిన్న తెల్లరాళ్ళు కలిగిన ఒక బంగారు చైను
- 2-7/8 తులాల తెల్లరాయి, 7 ముత్యాలు కలిగిన ఒక బంగారు చైను
- 28 అతుకుల ఒక బంగారు జడ, 3 పెద్ద, 3 చిన్నవి కలిగిన బంగారు కుచ్చుళ్ళు
- 91 ఆకుపచ్చ రాళ్ళు, 9 ఎర్రరాళ్ళు, ఒక పెద్దరాయితో బంగారు పూత కలిగిన ఒక ఎంబ్రాయిడెడ్ వైరమూడి
- 29 రాళ్ళు కలిగిన ఒక బంగారు పూత రాజముడి
- 21 రాళ్ల కలిగిన ఒక బంగారు పూత రాజముడి
- మూడు జతల బంగారు చెవి కమ్మలు
- ఒక బంగారు పతకము, పూజా పతకము
- చెక్కల అన్నపూర్ణమ్మ బహూకరించిన బంగారు మెడ హారం

వెండి వస్తువులు

- 4 పల్లెములు, రెండు చిన్నపల్లెములు, పెద్ద ఆర్ఘ్యపాత్ర, 2 మాస్, చెంచాలు, సమరాయి, వింజామరలు, వెండిగిన్నె,వెండి పాత్ర, 4 చిన్న ఉద్ధరిణిలు, 72 తులాల మూతతో కూడిన కమండలం, వెండికూజా, గ్లాసు, మర కలిగిన మూత

ఇత్తడి వస్తువులు

- 4 పెద్ద గంగాళాలు, 2 సీసపు పల్లెములు, 3 సీసరహిత పల్లెములు, 3 వేపుడు పళ్ళెములు, ఇనుపపొయ్యి, 30 శేర్లఅండా, 20 శేర్లఅండా, చిన్నగంట, పెద్దగంట, 3 పెద్దజోడు తబలాలలు, సోమసూత్రం, ఒకటిన్నర శేరు పాత్ర, రెండున్నర పాత్ర, 2 చిన్న గంగాళాలు, 3 చిన్నజోడు తబలాలు, బ్రస్ విన్నోస్, ఇత్తడిపై కప్పు గిన్నెలు, 2 పాత్రలు, 2 జతల కూర గిన్నెలు

వీటితో పాటు కోదండరామస్వామి వారికి వివిధ రకాల అలంకరణ వస్తువులు అప్పట్లోనె 5 వేల రూపాయల విలువగల గ్రంథాలయ పుస్తకాలు, 21 రకాల ఫర్నీచర్‌లను సంపాదించి పెట్టారు.

కొయ్యబొమ్మల ఖిల్లా కడప జిల్లా



కొయ్యబొమ్మల ఖిల్లా కడప జిల్లా. ప్రాణం లేని బొమ్మల్లో కూడా జీవం ఉట్టి పడేలా బొమ్మల తయారీ ఇక్కడి ప్రత్యేకత. చిట్టెలుక నుంచి గనేశుడి వరకు ఎలాంటి బొమ్మనైనా అలవోకగా చెక్కగల సామ ర్థ్యం ఇక్కడి కళాకారులకు వెన్నతో పెట్టిన విద్య. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన కొయ్యబొమ్మ కర్మాగారాల కుగ్రామమే శెట్టిగుంట. తమ పనితనంతో అప్పటి అమెరికా అధ్యక్షులు జార్జి బుష్ చేత సైతం ఔరా అనిపించిన దిట్టలు శెట్టి గుంట కళాకారులు. అయితే వారి పరిస్థిడు కడు దయ నీయ స్థితిలో ఉంది. బొమ్మలకు డిమాండ్ ఉన్నా ప్రభు త్వం సరైన చేయూత నివ్వకపోవడంతో కళాకారులు చెట్టుకొకరు, పుట్టకొకరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి జీవనం సాగిస్తున్నారు. ఒకప్పుడు కొయ్యబొమ్మల తయారీలో విశ్వవిఫణికి వేదికగా ఉన్న గ్రామమే ఈ శెట్టిగుంట. కడప జిల్లా రైల్వేకోడూరు మండలంలోని ఈ శెట్టిగుంట జాతీయంగా, అంతర్జా తీయంగా డిమాండ్ తెచ్చుకున్న కొయ్యబొమ్మల తయారీ కేంద్రం. 1920 నుంచి సుమారు 150 కుటుం బాలు ఇక్కడ కొయ్యబొమ్మల తయారీ చేస్తూ జీవనం సాగిస్తున్నాయి. స్థానిక అడవుల్లో లభ్యమయ్యే ఎర్రచందనం కలపను సేకరించి ఆ కలప తో వివిధ రకాల దేవతామూర్తులు, పూలకుండీలు, గృహోపకరణాలు, గ్లాసులు, భరిణలు, రాజు, రాణి బొమ్మలు తయారు చేస్తారు ఇక్కడి కళా కారులు. అలా తయారు చేసిన బొమ్మలను ఇతరత్రా వస్తువులను తిరుపతి, శ్రీకాళహస్తి, చెన్నయ్, బెంగు ళూరు, ముంబాయి వంటి ప్రాంతాల్లో విక్రయిస్తారు. అయితే ఇదంతా పదేళ్ల కిందటి మాట. అప్పటికీ, ఇప్పటికీ ఇక్కడి పరిస్థితి పూర్తిగా తారు మారైంది. కారణం ఎర్రచందనం కోసం దొంగలు చెలగేరిపోవడం. వారి కోసం అధికారులు దాడులు చేయడం వంటివి పెరిగిపోవడంతో కళాకా రులు అడవుల నుంచి కలప తెచ్చుకునేందుకు జంకు తున్నా రు. దీంతో బొమ్మల తయారీకి అవసరమైన ముడి సరుకు ఆగిపోయి చాలా మంది కళాకారులు ఉపాధి కోల్పోతున్నారు. దీనికి తోడు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందకపోవడంతో వలస వెళ్తున్నారు. చంద్రబాబు హయాంలో మాత్రం రాష్ట్ర రాజధాని స్థాయిలో స్టాల్స్ నడుపుకునే వెసులు బాటు ఉండేదనీ, బొమ్మల తయారీకి అవసరమైన ముడి సరుకు కూడా సకాలంలో అందేదనీ కళాకారులు చెబుతున్నారు. ఇపుడా పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముడిసరుకు ఇచ్చే వారు లేక, ప్రభుత్వం ఆదు కోక బతుకు భారమైందని కన్నీటి పర్యంతమయ్యారు. పూర్వం నుంచి బొమ్మలు తయారు చేస్తూ జీవనం సాగిస్తున్న శెట్టిగుంట కళాకారులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహ కారాలు అందడం లేదని తెలుస్తోంది. దీంతో బొమ్మల తయారీకి అవసర మైన ముడిసరుకు కొనేం దుకు ఇబ్బంది పడాల్సి వస్తోందని కళాకారులు వాపోతున్నారు. లేపాక్షి హస్తకళల కేంద్రం ఈ మధ్యనే శెట్టిగుంట కళాకారులకు ముడిసరుకు ఇచ్చి తమ కేంద్రం ద్వారా బొమ్మలు విక్రయిం చాలని తీసుకున్న నిర్ణయంపై కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బొమ్మలు బయట అమ్ముకునే వీలు లేకపోవడం కొంత బాధగా ఉందని చెబుతున్నారు. - రైల్వేకోడూరు

జాతీయ పతాక నిర్మాత పింగళి





జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య ఆగస్టు 2, 1878న దివి తాలూకా భట్లపెనుమర్రు గ్రామంలో జన్మించారు. ఆయన బాల్యం, విద్యాభ్యాసం ఇక్కడే కొనసాగింది. 12 సంవత్సరాలకే సెకండరీ విద్య పూర్తిచేసి 19 సంవత్సరాల ప్రాయంలోనే యుద్ధంలో చేరాలనే కోరికతో ముంబై వెళ్ళి సైన్యంలో చేరి ఆఫ్రికాకు వెళ్లారు. అక్కడ గాంధీజీని కలవటం, స్వాతంత్రోద్యమం పట్ల ఆకర్షితుడు కావడంతో ఇండియాకు తిరిగి వచ్చారు. అప్పటికే మద్రాసులో ప్లేగు వ్యాధి ప్రబలి ఉండటంతో దేశ ప్రజలను ఆ వ్యాధి నుంచి కాపాడాలన్న తపనతో వ్యాధి నివారణ అధికారిగా పనిచేశారు. 1904లో రష్యాను జపాన్ గెలిచిందన్న వార్త విని వెంకయ్యలోని జిజ్ఞాస మేల్కొని ఇది ఎలా సంభవం, పెద్ద దేశాన్ని ఇంత చిన్నదేశం ఎలా జయించింది అనే తపనతో జపాన్ భాష నేర్చుకుని అనర్గళంగా మాట్లాడారు. జపాన్ వెంకయ్య అని పేరు పెట్టారు ప్రజలు. ఆయనకు ఆ భాష నేర్పిన గురువుకు మన భాషను నేర్పి గురు రుణం తీర్చుకున్నారట వెంకయ్య, వారి పట్టుదల ఎంత దృఢమైనదో యువత గుర్తుంచుకోవాలి. దేశభక్తిగల వెంకయ్య 1906లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభల్లో పాల్గొని నాటి సభాధ్యక్షులైన దాదాబాయి నౌరోజి మన్ననలు పొంది నిర్ణయ సభ సభ్యునిగా గుర్తింపు పొందారు. వ్యవసాయంపై ఆసక్తితో పరిశోధనలు చేసి వ్యవసాయ శాస్త్రం అనే గ్రంథాన్ని ప్రజలకు అందించారు. వారి మేథా సంపత్తి నుంచి మనం ఎంతైనా నేర్చుకోవాల్సివుంది. అందుకే ఆయనను రాజకీయ ద్రష్టగా అభివర్ణించారు పెద్దలు. 1906లో కోల్‌కొతాలో జరిగిన కాంగ్రెస్ సభల్లో ఇంగ్లీషు వారిని పొమ్మంటూనే వారి జెండాను ఉపయోగించటం నచ్చని వెంకయ్య మనకంటూ ఒక జెండా కావాలనే తపనతో భారతదేశ జాతీయ పతాకం అనే గ్రంథాన్ని 1916లో మనకు అందించారు. అప్పుడు వారిని జెండా వెంకయ్యగా పిలిచే వారు. ఇలా చెప్పుకుంటూ పోతే వారి జీవిత విశేషాలు ఎన్నో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. 1921 మార్చి 31, ఏప్రిల్ 1వ తేదీన బెజవాడలోని గాంధీనగర్‌లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ మహాసభల్లో శాంతి సౌభాగ్యాలకు చిహ్నంగా మూడు రంగులతో గాంధీజీ సమక్షంలో వెంకయ్య రూపొందించిన జెండాను ఏకగ్రీవంగా కరతాళ ధ్వనుల మధ్య ఆమోదించబడి మొదట రాట్నం ఉన్న, తర్వాత పెద్దలు ధర్మానికి గుర్తుగా అశోకచక్రంతో మన జాతీయ జెండా కీర్తి అనే ఆకాశంలో విహరిస్తూ భారతదేశం మనది అనే స్ఫూర్తిని గర్వంగా చాటుతూ రెపరెపలాడుతోంది.



పత్రికలపై కేంద్రం దాడి

కేంద్రప్రభుత్వం వార్తా పత్రికలు, మేగజైన్లకు ఉపయోగించే న్యూస్ ప్రింట్ దిగుమతిపై 10 శాతం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం దురదృష్టకరం. ఇప్పటికే నిర్వహణ వ్యయం పెరిగి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పత్రికలకు ముఖ్యంగా చిన్న పత్రికలకు ప్రభుత్వ నిర్ణయం తలకు మించిన భారంగా మారుతుంది. కస్టమ్స్ సుంకాన్ని ఒక్కసారిగా పదిశాతం పెంచడం పత్రికలపై ప్రభుత్వదాడిగా పరిగణించాలి. ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం బాగా తగ్గిపోయి పత్రికలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. డిజిటల్ మీడియా బాగా విస్తరించడంతో పత్రికల్లో ప్రకటనలు తగ్గిపోయాయి. పెద్ద పత్రికల్లో చాలా భాగం ప్రభుత్వకనుసన్నల్లోనే వుంటున్నాయి. మీడియా సంస్థలు క్రమంగా గుత్త పెట్టుబడిదారుల చేతుల్లోకి పోతున్నాయి. ప్రభుత్వాల నుంచి ఇతరత్రా పెద్దఎత్తున రాయితీలు పొందుతున్న బడా పారిశ్రామిక వేత్తలు వారి ఆధీనంలోని మీడియా సంస్థల్లో వచ్చే లాభనష్టాలను లెక్క చేయరు. ప్రభుత్వం ప్రకటనల రూపంలోనూ ఇతరత్రా రాయితీల ద్వారా వారికి సహాయపడుతూనే వుంది. ఎటొచ్చీ మీడియం, చిన్న పత్రికల నిర్వహణే ప్రమాదంలో పడుతుంది. అధికారంలో వున్నవారు తమ అభిప్రాయాలు, ఆలోచనలు తప్ప మరొక ఆలోచన ప్రజల్లోకి వెళ్లేందుకు ఇష్టపడడం లేదు. న్యూస్ ప్రింట్‌పై అదనపు పన్నులు విధించడం వల్ల పాలకుల పట్ల విమర్శనాత్మకంగా వ్యవహరించే పత్రికలను అదుపు చెయ్యడానికి ప్రభుత్వం పూనుకొంది. ఏటా దేశంలో ఉత్పత్తి అయ్యే న్యూస్‌ప్రింట్ పది లక్షల టన్నులు మాత్రమే. దేశంలోని వార్తా పత్రికలు, మేగజైన్లకు ఏటా 25 లక్షల టన్నుల న్యూస్‌ప్రింట్ అవసరం. అందుకని న్యూస్‌ప్రింట్ అవసరాల కోసం ఖచ్చితంగా దిగుమతులపై ఆధారపడాల్సిందే. తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్న కొన్ని పత్రికలకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటనలను నిలిపివేసింది. ఇలాంటి పరిస్థితుల్లో న్యూస్ ప్రింట్‌పై అదనపు పన్ను విధించడం వెనుకవున్న ప్రభుత్వ లక్ష్యం స్పష్టంగా అర్థమవుతోంది. ప్రజాసమస్యలను, పక్కకునెట్టి తమకు అనుకూల వార్తలను మాత్రమే ప్రజలకు చేరేలా చేయడానికే ప్రభుత్వం పత్రికలపై ఇలాంటి దాడికి పూనుకొంది. పత్రికా స్వేచ్ఛను, సమాచారం తెలుసుకొనేందుకు ప్రజలకున్న హక్కును కాపాడాలనుకొనేవారెవ్వరూ ఇలాంటి విధానాలను సమర్థించజాలరు. ఇలా పత్రికలను అదుపుచేయాలనుకోవడం పత్రికా స్వేచ్ఛపై దాడిగానే భావించాలి. కేంద్రప్రభుత్వం మరో వైపున వర్కింగ్ జర్నలిస్టుల, మొత్తం కార్మికవర్గం హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తోంది. 44 కార్మికచట్టాల స్థానే నాలుగు కోడ్‌లను ప్రవేశపెట్టాలనే ప్రయత్నం చేస్తున్నది. దేశవ్యాప్తంగా కార్మికుల, ఉద్యోగుల, జర్నలిస్టుల, పత్రికల్లో పనిచేసే ఇతర సిబ్బంది హక్కులు కాపాడుకొనేందుకు జరుగుతున్న పోరాటంలో మన వంతు పాత్రను నిర్వహించాల్సిన అవసరం ఉంది. ◆













ప్రజాశక్తి వెన్నుదన్ను బొమ్మారెడ్డి



అన్ని దశలలోనూ బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.'ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పై తొమ్మిదవ వసంతంలోకి అడుగు పెట్టిందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది.

1917లో కృష్ణాజిల్లా తేలప్రోలు గ్రామంలో ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. 2006 అక్టోబరు 13న కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు వున్నారు. ఆ ముగ్గురికి ఆయన కోరుకున్న పద్ధతిలోనే సంస్కరణ వివాహం జరిపించారు. తొమ్మిది పదుల నిండైన జీవితంలో అయిదు పదులు కమ్యూనిస్టు పత్రికా సంపాదకునిగా ప్రస్థానం సాగించారు. 1942లో కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రజాశక్తి రావడంతో అందులో సబ్ ఎడిటర్‌గా చేరారు. కొన్నాళ్లకే పత్రికను ప్రభుత్వం నిషేధించినా బొమ్మారెడ్డి పత్రికా రంగాన్ని విడనాడలేదు. ఆనాటి 'ఆనంద వాణి' పత్రికకు వ్యాసాలు రాస్తుండేవారు. కమ్యూనిస్టు నాయకులందరూ అజ్ఞాత వాసంలోకి వెళ్లగా బొమ్మారెడ్డి మాత్రం గన్నవరం తాలూకా కపిలేశ్వరపురం వద్ద రహస్యంగా రాజకీయ తరగతులు నిర్వహిస్తుండేవారు. అప్పట్లో 'జనత' పత్రికను ఉపయోగించుకోవలసిందిగా గంగినేని వెంకటేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి కబురంపారు. 'జనత' పత్రికను కమ్యూనిస్టు పార్టీ తీసుకుని బొమ్మారెడ్డి, మా భూమి నాటక కర్త వాసిరెడ్డి భాస్కరరావును సంపాదక వర్గంగా నిర్వహించాడు. ఆలోగా విజయవాడలో పార్టీ నాయకులపై నిర్బంధం ముమ్మరం కావడంతో పత్రికను మూసేసి బొమ్మారెడ్డిని మద్రాసు వెళ్ళమని పార్టీ ఆదేశించింది. మద్రాసులో కమ్యూనిస్టు పార్టీ ఒక లా విద్యార్థి పేరుతో 'సందేశం' అనే వార పత్రికను నడిపింది. బొమ్మారెడ్డి ఆ పత్రికలో కొద్దికాలం పనిచేశారు. ఇంతలో తాపీ ధర్మారావు గారి 'జనవాణి'లో చేరవలసిందిగా పార్టీ ఆదేశించింది. దాంతో బొమ్మారెడ్డి తాపీధర్మారావు కుమారుడు మోహనరావుతో కలిసి ఆ పత్రికలో పనిచేశాడు.

మద్రాసులో బొమ్మారెడ్డి లాంటి కమ్యూనిస్టుల పరిస్థితి మరీ ఇబ్బందికరంగా వుండేది. ఆంధ్రలో పార్టీమీద ప్రభుత్వ నిఘా ఎక్కువ కావడంతో నాయకులు మద్రాసుకొచ్చి తలదాచుకునేవారు. వారికి వసతి ఏర్పాట్లు చేసే బాధ్యత బొమ్మారెడ్డి లాంటి యువకులపై వుండేది. ఎప్పుడు పోలీసులు కన్ను తమపై పడుతుందోననే వాతావరణంలో నాయకులు ప్రాణాలకు తెగించి పనిచేయాల్సి వచ్చేది. ఇంతలో తెలంగాణా పోరాటం ముగిసి ఆంధ్రలోకి తిరిగి వచ్చి పని చేయడానికి అనువైన పరిస్థితులేర్పడడంతో బొమ్మారెడ్డి విజయవాడ చేరుకుని 'ప్రజాశక్తి' వారపత్రికలో పనిచేయడం ప్రారంభించారు. విశాలాంధ్ర సంపాదకవర్గంలో చేరి పన్నెండేళ్లపాటు అంటే పార్టీలో చీలిక వచ్చేవరకు అందులో పనిచేశారు. చీలిక తరువాత సిపిఐ(ఎం) తరపున 'జనశక్తి' వార పత్రిక నిర్వహించబడుతుండేది. అప్పట్లో 'జనశక్తి' ఎడిటర్‌ను అరెస్టు చేయడంతో పత్రికా నిర్వహణ బాధ్యత పార్టీ బొమ్మారెడ్డికి అప్పగించింది. నాయకులు విడుదలైన తరువాత 'జనశక్తి' దినపత్రికగా మారినా కొన్నాళ్లకు అది మార్క్సిస్టు లెనినిస్టుల చేతికిపోయింది. ఆ తరువాత 'ప్రజాశక్తి' వారపత్రికగా మొదట కొంత కాలం నడిచి తరువాత ద్వైవార పత్రికగా, అటుపిమ్మట దినపత్రికగా మారింది. అన్ని దశలలోను బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పై ఏడవ వసంతంలోకి అడుగిడిందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి 'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది. ◆

ప్రజాశక్తి తొలి సంపాదకుడు

మద్దుకూరి చంద్రం

కృష్ణాజిల్లా వెంట్రప్రగడ గ్రామంలో 1907లో జన్మించిన మద్దుకూరి చంద్రశేఖరరావుగారు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి అనేకసార్లు జైలుశిక్షను అనుభవించారు. ఆ తరువాత అంచెలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదిగి 1935-36లో కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికైనారు. ఆ పిమ్మట కొంతకాలం కాంగ్రెస్‌లోనే వామపక్షవాదిగా ఉండి కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరారు. అటుపిమ్మట కమ్యూనిస్టు పార్టీలో చేరి నాయకత్వ స్థాయికి ఎదిగారు.

కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యంలో ఉన్న కంగ్రెస్ సోషలిస్టుపార్టీ నాయకత్వంలో 1973లో రాజమండ్రిలో నెలకొల్పిన నవశక్తి వారపత్రికకు ముద్దుకూరి చంద్రశేఖరరావుగారు సంపాదకులుగా వ్యవహరించారు. ఆ తరువాత ఆ పత్రిక విజయవాడకు తరలించారు. నిర్బంధ కాలంలో రహస్యంగా నిర్వహించిన స్వతంత్ర భారత్‌కు ఆయన సంపాదకుడిగా ఉన్నారు. కమ్యూనిస్టుపార్టీకి బహిరంగంగా పనిచేయడానికి అవకాశాలు ఏర్పడిన తరువాత పార్టీ అధికార పత్రికగా ప్రారంభించబడిన ప్రజాశక్తి వారపత్రికకు 1942 నుండి 45 వరకూ సంపాదకులుగా ఆయన పనిచేశారు. అటుపిమ్మట 1952లో విశాలాంధ్ర దినపత్రికగా మారినప్పుడు దాని సంపాదకత్వ బాధ్యతలను ఆయన నిర్వహించారు. ప్రారంభంలో ప్రచురించబడిన నవశక్తి, ప్రజాశక్తి , విశాలాంధ్ర పత్రికలకు సంపాదకత్వాన్ని నెరపిన కారణంగా ఆయనకు కమ్యూనిస్టు పత్రికల పితామహుడుగా పేర్కొనడం జరిగింది. పత్రిక సంపాదకుడుగా ఉంటూనే తన వ్యాసాలద్వారా ఆయన అభ్యుదయ సాహిత్య ఉద్యమానికి ప్రజానాట్యమండలి కృషికి ఎంతగానో తోడ్పడి తెలుగు ప్రజల సాంస్కృతిక పునరుజ్జీవనానికి సహాయపడిన వారిలో ఆయన ప్రముఖులు. ◆

ప్రజాశక్తి! రా!

గొంతులేని వాళ్ల గోడు తెలపడానికి రా!
డంబాలను, ఆడంబరాలను హతమ ర్చడానికి
అబద్ధాల చీకట్ల మీదికి స్వేచ్ఛా స్వతంత్రపు
స్వర్ణకాంతులు ప్రసరించడానికి
ప్రపంచాన్ని మార్చడానికి
ప్రజాశక్తి!రా!
- మహాకవి శ్రీశ్రీ



పత్రికా రంగం - సుందరయ్య

విజయవాడలో ప్రస్తుతమున్న విశాలాంధ్ర భవన నిర్మాణం జరిగే సందర్భంగా ఆ ప్రాంతానికి 'సుందరయ్య నగర్' అని నామకరణం చేయాలని అప్పటి పార్టీ విజయవాడ నగర కమిటీ నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ననుసరించి ఆయన పేరుతో ఒక బోర్డు పెట్టి ఆ సందర్భంగా జరిగిన సభలో నాయకులు ప్రసంగించారు. ఆ వార్తను 'సుందరయ్య నగర్ ప్రారంభోత్సవం' శీర్షికతో విశాలాంధ్రలో ప్రచురించారు. ఆ వార్త పేపరులో పడిన సాయంత్రమే సుందరయ్య ఎక్కణ్ణుంచో విజయవాడ వచ్చారు. పత్రికలో ఆ వార్త చూసి ఆయనెంతో చికాకు పడ్డారు. తతిమ్మా ఎడిషన్లలో ఆ వార్త ప్రచురించవద్దని ఆయన సంపాదకవర్గాన్ని కోరారు. తర్వాత తన పేరుతో ఏర్పాటు చేసిన బోర్డును కూడా తీసివేయించారు. ఆ విధంగా ఆయన వ్యక్తి ఆరాధనాతత్వాన్ని వ్యతిరేకించి ఆనాడే తన విలక్షణమైన వ్యక్తిత్వాన్ని నిరూపించుకున్నారు. జనశక్తి దినపత్రిక ప్రారంభోత్సవం సందర్భంగా జరిగే సభ అది. హాజరైన జనం 'సుందరయ్య జిందాబాద్' అని నినాదాలు చేస్తుంటే ఆయన వారిని వారించారు. అలాంటి నినాదాలు తనకు నచ్చవనీ, తాను చనిపోయేంతవరకూ కమ్యూనిస్టుగా ఉండి విధి నిర్వహణలో మృతి చెందినప్పుడే అలాంటి పొగడ్తలు కురిపించవచ్చుగానీ.. తాను జీవించి ఉండగా జిందాబాద్ నినాదాలు ఇవ్వొద్దని ఆయన నిర్ధ్వంధంగా చెప్పారు. అలాగే తన పేరిట విగ్రహాలను వేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా తప్పుపట్టేవారు. విగ్రహాలకు బదులుగా గ్రంథాలయాల వంటివాటిని స్థాపించి ప్రజల్లో చైతన్య, విజ్ఞాన కాంతులను ప్రసరింపచేయాలని కోరేవారు.


సుందరయ్యకు ఓసారి పెద్ద జబ్బు చేసింది. ఆయన మాస్కోకు చికిత్సకు వెళ్లేముందు మద్రాసు ఆసుపత్రిలో ఉంటున్న ఆయనను పరామర్శించి వీడ్కోలు చెప్పేందుకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మద్రాసు వెళ్లారు. మీరు ఆరోగ్యంతో తిరిగి రావాలని తాను ఆంకాంక్షిస్తున్నాననీ, అయితే ఈ సందర్భంగా మీ కోరిక ఏమిటనీ సుందరయ్యను ప్రశ్నించారు. దీనికాయన తనకెలాంటి సదుపాయాలూ సమకూర్చవద్దనీ, తెలంగాణా పోరాటంలో పాల్గొని ఇంకా జైళ్లలో మగ్గుతున్న కమ్యూనిస్టులను విడుదల చేస్తే సంతోషించగలననీ చెప్పారు. ఈ విషయమై ఎంతోకాలంగా విన్నపాలు పంపినా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సుందరయ్య కోరిక మేరకు ఆనాటికి జైళ్లలో ఉన్న తెలంగాణా పోరాట యోధులందరినీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలంగాణా వీరుడు నల్లా నరసింహులు తన ఆత్మకథలో రాసుకున్నారు.

సుందరయ్య మాస్కోలో చికిత్స పొందుతున్న సందర్భంలో జనశక్తి పత్రికలో.. ఆసుపత్రిలో ఉన్న సుందరయ్యను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుస్లోవ్ వచ్చి పరామర్శించారనే వార్త వచ్చింది. ఈ వార్తను సుందరయ్య మాస్కోలో చూశారు. వెంటనే అప్పటి జనశక్తి సంపాదక బాధ్యతలు చూస్తున్న బొమ్మారెడ్డికి సుందరయ్య మాస్కో నుంచి ఓ ఉత్తరం రాశారు. 'నేనుగానీ, లీలగానీ ఈ వార్తను పంపలేదు. ఇక్కడ డాక్టర్లు తదితరులు నన్ను శ్రద్ధగా చూస్తున్నారనేది వాస్తవమే. కానీ సుస్లోవ్ వచ్చి నన్ను పరామర్శించారన్నది నిజంకాదు. ఆ వార్త మీకెలా వచ్చిందో. అది సున్నితమైన అంశమిది. మన పత్రికలో ఆ పొరబాటును సరిదిద్దండి' అని ఉత్తరంలో రాశారు. సుస్లోవ్ అంతటి గొప్ప నాయకుడు తనను పరామర్శించడానికి వచ్చినా.. ఆనాటి రాజకీయ పరిస్థితి దృష్ట్యా నిర్మొహమాటంగా ఆ వార్తను సరిచేయమనడం సుందరయ్య సున్నిత రాజకీయ దృక్పథానికి చిహ్నం. ఆయన అనారోగ్యంతో ఉన్నా అదే ఉత్తరంలో.. ఇక్కడ కామ్రేడ్స్ పరిస్థితి గురించి సవివరంగా తెలుపాల్సిందిగా రాయడం విశేషం. సుందరయ్య క్రమశిక్షణను ఖచ్చితంగా పాటించేవారు. ఓసారి ప్రజాశక్తిలో పనిచేసేవారిలో అకస్మాత్తుగా నలుగురు సబెడిటర్లు జబ్బు పడ్డారు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న బొమ్మారెడ్డి వద్దకు సుందరయ్య వచ్చి.. అస్వస్థత చెందిన సబెడిటర్లు తిరిగి పనిలోకి వచ్చేంతవరకూ రచయితలుగా ఉన్న



నలుగురిని నేను పంపుతాను. అందుకు నీవు అంగీకారం తెలుపుతావా? అని అనుమతి కోరారు. నిజంగా ఆయన స్థానమేమిటీ, నా స్థానమేమిటీ అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా సంపాదక బాధ్యతలు నిర్వహిస్తున్న తన అంగీకారాన్ని కోరడం సుందరయ్య క్రమశిక్షణకూ, నమ్రతకూ ప్రబల నిదర్శనమని బొమ్మారెడ్డి తన స్వీయ గ్రంథం 'జ్ఞాపకాలు-అనుభవాలు'లో పేర్కొన్నారు. ◆

ప్రజాశక్తి ప్రస్థానం మహోజ్వలం



వి.ఆర్.బొమ్మారెడ్డి

ఏదైనా ఒక ఉద్యమం అది స్వాతంత్ర్య పోరాటం కావచ్చు, విప్లవ కార్యాచరణ కావచ్చు. అలాంటి సమయాలలో ప్రతి దేశంలోనూ పత్రికలు విశిష్ట పాత్రను పోషించాయి. అందుకే వాటి పాత్ర గురించి లెనిన్ ఇలా అన్నారు. ' పత్రిక సమిష్టి ఆందోళన కారుడు మాత్రమే కాదు... సమిష్టి ఉద్యమ నిర్మాత కూడా'.

భారతదేశంలో అభ్యుదయ భావాలు-పత్రికలు

భారతదేశంలో సోషలిస్టు భావాల్ని ప్రచారం చేయటానికి మొట్టమొదటిగా 'సోషలిస్టు' అనే వారపత్రిక 1922 ఆగుస్టు 5న ప్రారంభమైంది. మన స్వాతంత్ర్య ఉద్యమంలో కాన్పూరు కుట్రకేసు దేశవ్యాప్తంగా పెద్ద సంచలనాన్ని రేకెత్తించింది. సరిగ్గా ఆ కాలంలోనే కమ్యూనిస్టు భావాలు దేశం నలుమూలలకూ వ్యాపించటం ప్రారంభమయింది.

సోషలిస్టు భావాల వ్యాప్తికి దేశంలో రహస్యంగా ప్రచురింపబడిన పత్రికలు, పుస్తకాలతో పాటు, ఇంగ్లండ్ నుండి రహస్యంగా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పోలీసుల కన్నుగప్పి పత్రికలు, పుస్తకాలు వచ్చేవి. ఈ సారస్వతం యువకులకూ, విద్యార్థులకూ అమృత సమానంగా ఉపకరించేవి.

1934-39 మధ్యకాలంలో మద్రాసు నుండి వెలువడిన 'న్యూఏజ్' ఆంగ్ల మాసపత్రిక దక్షిణ భారతదేశంలో, 1937లో పి.సి.జోషి సంపాదకత్వంలో బొంబాయిలో ప్రారంభించబడిన 'నేషనల్ ఫ్రంట్' వారపత్రిక కమ్యూనిస్టు ఉద్యమంతోపాటు ప్రజాసంఘాల నిర్మాణానికి కూడా ఎంతగానో తోడ్పడింది.

ఆంధ్రలో 1933 తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమైంది. అభ్యుదయ భావాలను ప్రచారం చేసేందుకు 1937లో 'నవశక్తి' వారపత్రిక ప్రారంభించబడింది.

రెండో ప్రపంచయుద్ధం 1939లో ప్రారంభమైంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు బ్రిటన్‌తోపాటు భారతదేశాన్ని కూడా యుద్ధంలోకి దించారు. ఆ కాలంలో బ్రిటిష్ చర్యను విమర్శించిన పత్రికలు క్రూరంగా అణచివేయబడ్డాయి. 'నేషనల్ ఫ్రంట్' వారపత్రికతోపాటు, వివిధ భారతీయ భాషల్లో ముద్రింపబడే పత్రికలన్నీ నిషేధింపబడ్డాయి. తర్వాత వివిధ రాష్ట్రాల మధ్య సంధానకర్తగా, 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్లంలో మాసపత్రిక ప్రచురించబడింది. ఆ కాలంలో ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి వివిధ భాషల్లో రహస్య పత్రికలు పరిమిత స్థాయిలోనైనా నడిచాయి. ఆంధ్రదేశంలో 'స్వతంత్ర భారత్' ఒకటి.

జాతీయ, అంతర్జాతీయ మార్పుల దృష్ట్యా 1942లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడింది. ఆంధ్రలో ప్రజాశక్తి వారపత్రిక వెలువడింది. 1945లో అది దినపత్రికగా ప్రచురించబడింది.

1948-52 మధ్యకాలంలో కమ్యూనిస్టు పార్టీ తిరిగి తీవ్ర నిర్బంధ విధానానికి గురయింది. కమ్యూనిస్టులు పని చేసే పత్రికలను కూడా ప్రభుత్వం నిషేధించింది. నిర్బంధ కాలంలో బొంబాయి నుండి గుజరాతీ, మరాఠీ భాషల్లో 'మషాల్' పేరుతో దినపత్రికలు వెలువడ్డాయి. కొన్ని మాసాల తర్వాత అవి నిషేధించబడ్డాయి. తర్వాత 1949-51 మధ్యకాలంలో మరాఠీభాషలో 'యుగంతర్' గుజరాతీ భాషలో 'జై గుజరాత్' వారపత్రికలు వెలువడ్డాయి.

1952 తర్వాత

1952 నుండి తిరిగి కమ్యూనిస్టు పార్టీ బహిరంగంగా పనిచేయసాగింది.. దేశవ్యాపితంగా వివిధ భాషల్లో పత్రికలు ప్రారంభించబడ్డాయి. ఆంధ్రాలో 'ప్రజాశక్తి' 'మళయాళంలో దేశాభిమాని', బెంగాల్‌లో 'స్వాధీనత' అలాంటి పత్రికలే.

ఉత్తేజకర స్మృతులు

బొంబాయి నుండి వెలువడే పత్రిక 'నేషనల్ ఫ్రంట్' ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభం కాగానే నిషేధింపబడింది. ఆ తర్వాత 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్ల మాసపత్రిక రహస్యంగా ప్రచురించబడింది. పోలీసులు బొంబాయిలో దీనికి పెద్ద ప్రెస్ ఉండేదని భావించేవారు. కానీ ఒక చిన్న ప్రెస్ మాత్రమే ఉండేది. ఆ ప్రెస్ కోసం రెండున్నర సంవత్సరాల కాలం పోలీసులు బొంబాయి నగరమంతా గాలించారు. కాని ప్రెస్ స్థావరం దొరకలేదు. అలా అడుగడుగునా ఆపదల్ని ఎదుర్కొంటూ ప్రాణసమానంగా ప్రెస్‌ను కాపాడుకోవాల్సి వచ్చేది. ఆ రోజుల్లో బెంగాల్, పంజాబ్, ఆంధ్ర తదితర ప్రాంతాలకు చెందిన ఎంతోమంది యువకులు కంపోజిటర్స్‌గా ఆ ప్రెస్‌లో పనిచేశారు. ఆ రోజుల్లోనే ఆంధ్రదేశానికి చెందిన వెంకటేశ్వరరావు అనే కంపోజిటర్ రహస్య ప్రెస్‌లో పనిచేస్తూ మృతి చెందాడు. ఏ ప్రతికూల్లో పనిచేయటానికి, త్యాగాలు చేయటానికి, ఆ రోజుల్లో ఎంతోమంది ఉత్సాహపడుతూ ఉండేవారు. ఎడిటర్లు, వర్కర్లు అందరూ పూర్తికాలం అదే పనిగా ఉన్న వారే. అదేవిధంగా వేతనాలలో కూడా వ్యత్యాసాలు ఉండేవి కావు. ప్రతి ఒక్కరికీ రు.25/-లు వేతనం ఇవ్వబడేది. కుటుంబం ఉన్నవారికి మాత్రం అదనంగా రు.30/-లు అలవెన్సు ఇవ్వబడేది. ప్రెస్‌లో పనిచేసేవారిలో పెక్కుమంది బ్రహ్మచారులుగా ఉండేవారు. పని ఒత్తిడిగా ఉండటం వల్ల ఆ రోజుల్లో రెండు షిఫ్ట్‌లు నిర్వహింపబడేవి. అవసరం అయినప్పుడు సిబ్బంది రోజుకు 20 గంటలు పనిచేసేవారు.

ప్రెస్‌పై దాడి - వీరోచిత ప్రతిఘటన

1945 జనవరిలో బొంబాయిలో కాంగ్రెస్‌వాళ్లు జనాన్ని రెచ్చగొట్టి పత్రిక ప్రెస్‌పై దాడి చేయించారు. ప్రెస్‌లోని ప్రతి ఒక్క కార్మికుడూ వీరోచితంగా నిలబడి ప్రతిఘటించారు. దాడిచేసిన మూక వందరెట్లు ఉన్నా కార్మికులు చలించలేదు. తరిమితరిమి కొట్టారు. దాదాపు కార్మికులందరికీ ఆ ప్రతిఘటనలో దెబ్బలు తగిలాయి. అయినా నిలబడి ఎదుర్కొన్నారు. దుండగుల దాడిలో అచ్చుయంత్రం దెబ్బతిన్నది. న్యూస్‌ప్రింట్ కాల్చివేయబడింది. అయినా పత్రిక ఆగిపోలేదు. మరో ప్రెస్‌లో రాత్రింబవళ్లు పనిచేసి రెండు వారాలపాటు పార్టీ పత్రికలు ముద్రింపబడ్డాయి. అటు తర్వాత కూడా కాంగ్రెస్‌వాదులు పెక్కుసార్లు ప్రెస్‌పై దాడిచేశారు. ఒకసారి బాంబు కూడా విసిరారు. 1950లో ప్రజాశక్తి మేనేజర్ నాగులపల్లి కోటేశ్వరరావును అరెస్టుచేసి రాజమండ్రివద్ద కాల్చి చంపారు.

ఆంధ్రలో పత్రికలు

ఆంధ్రలో ప్రచురించబడిన అభ్యుదయ, కమ్యూనిస్టు పత్రికలకు కూడా ఉజ్వల చరిత్ర ఉంది. ఎన్నో నిర్బంధాలు... ఎన్నో ఆటుపోట్లు.. ఎంతో దమనకాండ.. వాటన్నింటినీ త్యాగదీక్షతో.. ఆశయబలంతో ఎదుర్కొని ఇక్కడ కూడా పత్రికలు ప్రచురించాల్సి వచ్చింది.

ఉప్పు సత్యాగ్రహం అనంతరం అనేకమంది యువకులు, టెర్రరిస్టు భావాలుగల వారు సోషలిజం వైపుకు ఆకర్షింపబడ్డారు. తత్ఫలితంగా కొన్ని పత్రికలు వామపక్ష రాజకీయాలతోపాటు, సోషలిస్టు భావాలను అవి స్పష్టంగా ప్రచారం చేయనారంభించాయి. 1935 ప్రాంతంలో 'ప్రభ' అనే పక్షపత్రిక అతివాద భావాలను, కొంతవరకు సోషలిస్టు భావాలను వ్యాప్తిలోకి తెచ్చింది.

'నవశక్తి'

అయితే... సోషలిస్టు పత్రికగా ఆంధ్రదేశంలో మొట్టమొదటిసారిగా ప్రచురింపబడిన పత్రిక 'నవశక్తి'. 1937, డిసెంబర్ 15న రాజమండ్రి నుండి ఆ తర్వాత విజయవాడ నుండి నడపబడింది. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ నిషేధంలో ఉంది. కొన్నాళ్లు రాజమండ్రి నుండి నడిచిన నవశక్తి ఆ తర్వాత విజయవాడ నుండి వెలువడింది.

నవశక్తి త్రిపుర కాంగ్రెస్ సంచిక భారత జాతీయోద్యమాన్ని మార్క్సిస్టు దృక్పథంతో సింహావలోకనం చేసింది. అలాగే రష్యన్ సంచిక సోవియట్ విజయాలను వివిధ వ్యాసాలలో వివరించింది. పై రెండు ప్రత్యేక సంచికలు దేశభక్తుల్ని ఎంతగానో ఆకర్షించి, వారు కమ్యూనిజంవైపు మొగ్గటానికి తోడ్పడినాయి.

రెండో ప్రపంచయుద్ధం ఆరంభం కాగానే నిర్బంధ విధానం తీవ్రమైంది. దాన్ని ముందుగానే పసికట్టి పత్రికకు సంబంధించిన ప్రెస్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా ముందే జాగ్రత్తలు తీసుకొని నాయకులతో పాటు సంపాదకులు కూడా అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయారు.

రహస్య పత్రికగా 'స్వతంత్ర భారత్'

1939-42 మధ్యకాలంలో 'స్వతంత్ర భారత్' అనే పత్రిక రహస్యంగా ప్రచురించబడింది. ఆ పత్రిక దగ్గర ఉంటే జైలుశిక్ష పడే రోజులవి. అయినా అనేకమంది ఆ పత్రికను చదివేవారు..

ప్రజాశక్తి వారపత్రిక

1942 జూన్‌లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడటంతో నాయకులు చాలామంది అజ్ఞాతవాసం నుండి, జైళ్ల నుండి బయటకి వచ్చారు. ఆ స్థితిలో 1942, జూన్ 17న ప్రజాశక్తి వారపత్రికగా అవతరించింది. అధికార రీత్యా కమ్యూనిస్టు పత్రికగా పేర్కొనబడిన మొదటిపత్రిక ప్రజాశక్తి. ఆ విధంగా రెండున్నర సంవత్సరాలపాటు వారపత్రికగా ప్రజాశక్తి నడిచింది.

దినపత్రికగా ప్రజాశక్తి

ఇప్పటివలె కాక ఆనాడు ఒక కమ్యూనిస్టులు పనిచేసే దినపత్రిక ప్రచురణకు ప్రభుత్వ అనుమతి పొందాలంటే చాలా కష్టమైన పని. దానికితోడు దినపత్రికకు అవసరమైన సిబ్బందిని, యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవటానికి తగిన వనరులు, డబ్బు కూడా అవసరం. దినపత్రిక నిధికి పిలుపు ఇవ్వగానే సామాన్య ప్రజలు, పార్టీ అభిమానులెందరో విరాళాలందించారు. అభ్యుదయ యువకవులు సంపాదకవర్గంలో పనిచేయటానికి తమ సంసిద్ధత వెల్లడించారు. ప్రఖ్యాత చిత్రకారుడు, కవి, నవలాకారుడు అయిన అడవి బాపిరాజు ఉత్తేజితుడై తనంతతానుగా ప్రజాశక్తి ముఖచిత్రానికి అక్షరాలు రాసి పంపారు.

1945 డిసెంబర్ 3న ప్రజాశక్తి దినపత్రిక తొలి సంచిక విజయవాడ నుంచి వెలువడింది. ఆ విధంగా తెలుగునాట శ్రామికుల వాణిగా, అభ్యుదయ భావాల పతాకంగా ఉంది. ఆధునిక సౌకర్యాలు లేని ఆనాడు, విజయవాడలో దినపత్రిక నడపాలంటే అంత సులువైన పనికాదు. సంపాదకవర్గంలో చేరిన వారెవరికీ దినపత్రికలోఅంతకుముందు పనిచేసిన అనుభవం లేదు. దీక్ష, ఉత్సాహమే వారికున్న పెట్టుబడి. వివిధ ప్రజా ఉద్యమాల్లో పనిచేసే కార్యకర్తలే ఎక్కడికక్కడ పత్రికా విలేకరులుగా పనిచేసేవారు.

ప్రజలిచ్చిన విరాళాలతో, కాట్రగడ్డ సోదరుల తోడ్పాటుతో మొగల్‌రాజపురంలో 'ప్రజాశక్తి నగర్' వెలిసింది. అక్కడే పత్రికలో పనిచేసేవారు కాపురాలుండేవారు. అభిమానులకు ప్రజాశక్తినగర్ యాత్రాస్థలంగా ఉండేది. ఎన్ని ఇబ్బందులెదుర్కోవాల్సి వచ్చినా ప్రజాశక్తి తెలుగు పత్రికా ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని పొందగలిగింది.

1948లో కమ్యూనిస్టు ఉద్యమంపై నిర్బంధకాండ ప్రారంభమైంది. పత్రికా కార్యాలయంపై పలుమార్లు పోలీసుదాడులు జరిగాయి. చివరికి నిర్బంధకాండ తీవ్రతరమైంది. పత్రిక ముద్రణాలయాన్ని, ప్రచురణల్ని, గ్రంథాలను పోలీసులు దాడిచేసి నాశనం చేశారు. ఆ విధంగా 1948 ఏప్రిల్ 22 తేదీలో ప్రజాశక్తి మూతపడ్డది.

రహస్య కాలంలో పత్రికలు

ప్రభుత్వ క్రూర నిర్బంధకాండలో... పాశవిక దాడుల్లో చాలామంది నాయకులు జైళ్లలో మగ్గవలసి వచ్చింది. వేలాదిమంది కాల్చివేయబడ్డారు. చిత్రహింసలకు గురిచేయబడ్డారు. అలాంటి పరిస్థితుల్లో పార్టీ సందేశాన్ని ప్రజలకు వేర్వేరు రూపాల్లో అందించటానికి కొన్ని పత్రికలు కృషిచేశాయి. జనత, సందేశం, జనవాణి పత్రికలు అలా నడుపబడ్డాయి.

తిరిగి ప్రజాశక్తి ప్రచురణ

1951 ఆగస్టు నుండి నిర్బంధకాండ కొంతవరకు సడలింది. ప్రధాన నాయకులంతా ఇంకా జైలులోనూ, అజ్ఞాతవాసంలోనూ ఉండగానే 1951 నవంబర్ 21వ తేదీ నుండి ప్రజాశక్తి వారపత్రిగా వెలువడటం ప్రారంభమైంది. 1952 జనరల్ ఎన్నికల సందర్భంగా ద్వైవారపత్రికగా వెలువడింది.

'విశాలాంధ్ర' ప్రారంభం

ఎన్నికల అనంతరం కమ్యూనిస్టు ముఖ్య నాయకులంతా బహిరంగంగా రావటంతో తిరిగి దినపత్రిక ప్రచురించాలని, ఆంధ్ర రాష్ట్రాన్నే గాక విశాలాంధ్రను కూడా సాధించాలనే లక్ష్యంతో దినపత్రికకు 'విశాలాంధ్ర' పేరు పెట్టారు ఆ విధంగా 1952 జూన్ 22న దినపత్రిక అవతరించింది.

మరో మజిలి - జనశక్తి దినపత్రిక

జైలు నుండి నాయకులంతా బయటికి వచ్చిన తర్వాత రానున్న జనరల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జనశక్తిని దినపత్రికగా తీసుకురావాలని నిర్ణయించారు. ఆ విధంగా 1966 సెప్టెంబర్ ఒకటిని జనశక్తి దినపత్రికగా ప్రచురణ ప్రారంభమైంది.

ప్రజాశక్తి పునర్వికాసం

తరువాత1968 జులై 28న 'ప్రజాశక్తి' వారపత్రికగా పునరుద్ధరింపబడింది. 13 సంవత్సరాలపాటు ప్రజాశక్తి వారపత్రికగా, ద్వైవారపత్రికగా, ఎన్నికల సందర్భంలో దినపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటి నుండి ప్రజాశక్తి తిరిగి దినపత్రికగా పునఃప్రారంభమై అప్రతిహతంగా ముందుకు సాగుతోంది.


ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
ప్రతి అక్షరం- ప్రజల పక్షం అనే నినాదంతో దినదినాభివృద్ధి చెందుతూ...
ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అనునిత్యం ఉద్యమించే
దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి
ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు
బోనమల ఖాదర్ వల్లి
తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు,
రాయచోటి, అన్నమయ్య జిల్లా.


ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం- ప్రజల పక్షం" అన్న నినాదంతో
నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు,
ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 44 సంవత్సరాలు
దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 45వ
వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి,
సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు,
అభిమానులకు ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు.
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
గడికోట
శ్రీకాంత్ రెడ్డి
వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని
సంపాదించుకున్న ప్రజాశక్తి దిన పత్రిక
నిజాన్ని నిర్భయంగా ఎలుగెత్తి చాటుతూ...
ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా
వార్తలు ప్రచురిస్తూ
ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే
దినపత్రిక 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు...

సరస్వతి మందిరం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

కల్లూరు, అన్నమయ్య జిల్లా.

ప్రజాశక్తి అభిమాని, (SRO MPL)

చదవండి!
చదివించండి !!

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. వివాహ, పుట్టిన రోజు, స్వదేశీ, విదేశీ ఆగమనం, పదవీ విరమణ సందర్భంగా మీ మిత్రులు, బంధువులకు శుభాకాంక్షల ద్వారా మీ సంతోషాన్ని తెలియజేయండి

చిరునామా :
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక కార్యాలయం, రామాలయం వీధి, కొత్తబస్టాండ్ దగ్గర, అప్సర హాల్‌కు వెళ్లే రోడ్డులో.. చెన్నూరు ధమ్ బిరియాని పక్క సందులో, కడప. ఫోన్ : 9490099287

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

45వ వార్షికోత్సవం

" ప్రతి అక్షరం - ప్రజల పక్షం " అన్న నినాదంతో నిజాలను
నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు,
ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 44 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి
చేసుకొని నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు,
పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.

ప్రజాశక్తి అభిమాని

రాజంపేట, అన్నమయ్య జిల్లా.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

45వ వార్షికోత్సవం

ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని
సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక నిజాన్ని
నిర్భయంగా ఎలుగెత్తి చాటుతూ...
ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా వార్తలు ప్రచురిస్తూ
ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ
సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు...

టమోటా మండీ యజమానులు

అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ,
నీరుగట్టువారిపల్లె, మదనపల్లె, అన్నమయ్య జిల్లా.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

45వ వార్షికోత్సవం



" ప్రతి అక్షరం - ప్రజల పక్షం " అన్న
నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ నేడు
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ
సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి,
సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు
ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.



సన్నపనేని
రవీంద్రనాయులు

రెయిన్-బో ఇంగ్లీష్ మీడియం స్కూల్

బ్రాంచి-1- నూనెవారిపల్లె, బ్రాంచి-2- బి.ఎస్.థియేటర్ దగ్గర, డి.బి.ఎన్.పల్లె.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

45వ వార్షికోత్సవం

తెలుగు పత్రికా రంగంలో
నూతన ఒరవడితో ప్రజాపక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని
సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత
పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

- ★ వైరస్, డెంగ్యూ ఫీవర్, అమ్మ జ్వరాలు, చికున్ ఫాక్స్, ఆటలమ్మ, తట్టు, దవడలమ్మ, హెపటైటిస్, బి వైరస్, ఆస్తమా, అలర్జీ, చర్మవ్యాధులు సంబంధిత వ్యాధులకు ప్రత్యేక చికిత్స.
- ★ సంతానలేమి, స్త్రీ, పురుషుల్లో వచ్చే లైంగిక సమస్యలు, తలనొప్పి, పక్షవాతం, మూర్ఛ మొదలైన వాటికి హాని చేయని హోమియో మందులతో ప్రత్యేక వైద్యం.
- ★ కామెర్లు, రక్తనాళాల సమస్య, నాడి మండల సమస్య, నయం చేయలేని దీర్ఘకాల వ్యాధులకు చికిత్సలు.




డా॥ పి.వి.రామానాయుడు
BHMS
హోమియోపతి వైద్యులు

రాజారామ్స్ హోమియో హాస్పిటల్
హోమియో పరిశోధన కేంద్రము

కమ్మవీధి, మదనపల్లి-517325

C M Y K


శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి చరిత్ర





ప్రజాశక్తి - రాయచోటి

అన్నమయ్య జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఆలయాల్లో రాయచోటి వీరభద్రాలయం ఒకటి. వీరభద్రుడు భద్రకాళీ సమేతుడై భక్తుల కోర్కెలను తీర్చే స్వామిగా పూజలందుకుంటున్నాడు. రాచవీడు కాలక్రమేణా రాయచోటిగా మారింది. రాయచోటిలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్రుడు భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్నాడు. 10, 11వ శతాబ్దంలో రాజాధిరాజచోళడు ప్రశాంత వాతావరణం కోసం అప్పటి మాండవ్యనదీ పరివాహక ప్రాంతంపై ఆయన దష్టి వెళ్లింది. అప్పట్లో ఈ ప్రాంతమైన దట్టమైన అటవీ ప్రాంతంగా ఉండేది. సెలయేటి ఇసుక తిన్నెల నదీ పరివాహక ప్రాంతంలో ఒక ఆశ్రమాన్ని నిర్మించుకొన్నారు. రాజు వెంట వచ్చిన మంది మార్బలంతో ఒక ఊరుగా ఏర్పడింది. రాజులు ఉండే ఊరు రాచవీడని , రాజులు తిరిగే రాచబాటని నానుడి. అనంతరం రాజచోళుడున్న ప్రాంతమే రాచవీడుగారూపొందినట్టు కథనం. శైవభక్తుడైన చోళరాజు మాండవ్యనదీ పరివాహక ప్రాంతంలో వీరభద్రుని ప్రతిమ ప్రతిష్టించాడని తెలుస్తోంది. కాగా దక్షప్రజాపతి కుమార్తె శంకురుడి అర్థాంగి సతీదేవి అగ్నిలో ఆహుతైనప్పుడు పరమశివుడు ఉగ్రుడై బ్రహ్మాండం బద్దలయ్యేలా హూంకారం చేసి తన జటాజూటమునందలి ఒక జూటను తీసి పర్వ తానికి కొట్టగా కోటి సూర్య ప్రకాశంతో కోరలు కలిగి భద్రకాళీ. అజ్ఞమేరకు దక్షయాగం చేసి అనంతరం భక్తుల రక్షణకు రాచవీడులో కొలువయ్యాడని పురాణాలు చెబుతున్నాయి. చోళడు ప్రతిష్టించిన ఈ ఆలయం కాకతీయ రాజులచే నిర్మితమైనట్టు, తదుపరి తుళవ వంశపు చక్రవర్తి శ్రీకష్ణదేవరాయులుచే 1484లో పునరుద్ధరించినట్టు చరిత్రకారులు పేర్కొన్నారు. అపురూప కళాశిల్ప వైభవంతో ఉట్టిపడే ఈ ఆలయంలో భద్రకాళీ వీరభద్రునితో పాటు వినాయకుడు, శివుడు, కాలభైరవుడు, చండీశ్వరుడు, శనిగ్రహాలు ఉన్నాయి. ఆలయానికి తూర్పు దిశలో 56 అడుగల దీపస్తంభవం చూపరులను ఆకట్టుకుంటోంది. ఇంత పెద్ద ఏకశిల దీపస్తంభం దక్షణ భారత దేశంలోనే మరెక్కడా లేదని చెప్పవచ్చు. ప్రతి ఏటా కార్తీక మాసంలో ఈ స్తంభంపై భాగంలో దీపం వెలిగించి స్వామి వారిని ఆరాదించడం ఆనవాయితీగా వస్తోంది. దక్షిణకాశిగా ప్రసిద్ధి గాంచిన ఈ క్షేత్రంలో వీరభద్రుడిని పూజిస్తే కష్టాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. కర్నాటక భక్తుల ఇలవేల్పుగా ఆలయాభివద్ధికి వారి కషి ప్రశంసనీయం. శివరాత్రి మాసంలో 11 రోజుల పాటు బ్రహ్మోత్సవాల్లో భక్తసందోహంతో రాయచోటి పట్టణం కళకళలాడుతుంది. ప్రతి సంవత్సరమూ కార్తీక పౌర్ణమి రోజు గుగ్గిళ్ళు పూజలు నిర్వహించడం విశేషం. హిందువులేగాక ముస్లింలు సైతం ఆలయానికి విచ్చేస్తారు. ఈ పూజల్లో కన్నడ భక్తులు విరివిగా విచ్చేసి పాల్గొంటారు. ఈ బ్రహ్మోత్సవాలు శివరాత్రితో ముడిపడి మహా నైవేద్యంతో ముగుస్తాయి. ఆయల కమిటీ నిర్వాహకులు యాత్రికులకు కల్పిస్తారు.



అక్షర సమరమే దీక్షగా మున్ముందుకు



ప్రజాశక్తి నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 42వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సమయం. అక్షరాక్షర దీక్షగా / ఆశయాలే రక్షగా / నడచి వచ్చిన దారులు / గడిచిపోయిన రోజులు...ఈ సందర్భంలో కళ్ల ముందు కదలాడతాయి. దానితో సన్నిహిత సంబంధం, భాగస్వామ్యం ఉన్న వారికి పత్రిక చరిత్ర, పెరుగుదల కళ్ల ముందు కదలాడతాయి. తెలుగులో పత్రికలు ప్రధానంగా సంఘ సంస్కరణలు, స్వాతంత్ర్య పోరాటం, వామపక్ష ఉద్యమాలు అన్న మూడు నేపథ్యాలలో తొలి అడుగులు వేశాయి. 1942లో ప్రజాశక్తి వార పత్రికగా ప్రారంభమైంది. ఆ విధంగా చూస్తే ఇది ఎనభై ఒకటవ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడంలోను, ప్రగతిశీల భావాలను వ్యాపింపచేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలక పాత్ర వహించింది. 1945లో దినపత్రికగా మారింది. సుందరయ్య, కంభంపాటి, మద్దుకూరి వంటి వారి కృషి ఇందులో ఉంది. శ్రీశ్రీ, కొకు, ఉప్పల వంటి సుప్రసిద్ధుల రచనలు దానిలో వచ్చేవి. గ్రాంధికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు ఒరవడి, భావాలకు ఒరిపిడి అయింది. ఇది నచ్చని ఛాందసులు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్–ప్రజాశక్తి పాస్' అని అపహాస్యం చేశారు కూడా! 1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్పడింది. మళ్లీ ఆరేళ్లకు 1951లో వారపత్రికగా పున:ప్రారంభమైంది. కొన్నాళ్ళ తర్వాత దినపత్రికగా మారినా నాడు విశాలాంధ్ర కోసం జరుగుతున్న పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని పత్రికకు కూడా అదే పేరు పెట్టారు. మద్దుకూరి చంద్రం, మోటూరు హనుమంతరావు తదితరులు దాని సంపాదకులుగా ప్రసిద్ధులు. ప్రజాశక్తి 1968లో వారపత్రికగా 1981 ఆగస్టు ఒకటవ తేదీన దినపత్రికగా అవతరించింది. మోటూరు హనుమంతరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య సమక్షంలో నాటి సిపిఎం కార్యదర్శి ఇఎంఎస్ నంబూద్రిపాద్ దాన్ని ఆవిష్కరించడం ఇంకా కళ్ల ముందు కదలాడుతున్నట్టుంది. చాలా మంది ఈ పత్రిక నడవటం కష్టమని మాతోనే అనేవారు. కాని సందేహాలు పటాపంచలు చేస్తూ అక్షరాయుధంగా పదునెక్కుతూ ప్రజాశక్తి ప్రస్థానం నడిచింది. అంకిత భావం గల నాయకత్వం, పాత్రికేయులు, కార్మికులు సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు పత్రిక శ్రేయోబిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి.

ఒకప్పుడు వాటిని మెయిన్ స్ట్రీమ్ పత్రికలనీ, ప్రజాశక్తి వంటి వాటిని వామపక్ష పత్రికలనీ అనేవారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి వంటివి మెయిన్ స్ట్రీమ్ కాగా చాలా పత్రికలు ఆయా పాలక పార్టీల స్ట్రీమ్‌లుగా, స్టీమ్‌లుగా మారాయి. ఈ పరిస్థితుల్లో విశ్వసనీయత, స్వతంత్రత, నిస్పాక్షికతలకు కట్టుబడి ప్రజల పక్షంగా యథార్థాన్ని ఆవిష్కరించే బాధ్యత పూర్తిగా మోస్తున్నది ప్రజాశక్తి వంటి పత్రికలే. అందుకే ప్రజలు వీటిని ఆదరిస్తారు, గౌరవిస్తారు. అయితే రానురాను ఈ సవాళ్ల తీవ్రమవుతాయే గాని తగ్గవు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మీడియా అనేది పాలకులకు సింహస్వప్నంగా వుంది. మోడీ అధికారం లోకి రావడానికి ఉపయోగించుకున్న సోషల్ మీడియానే ప్రజాస్వామిక వాదులు ఉపయోగించుకుంటే అపరాధమైపోతున్నది. సుప్రీం కోర్టు ముందు మీడియాకు సంబంధించిన కేసులు ఎన్ని వున్నాయో చెప్పడం కష్టం. ఇలాంటి సమయంలో కాలపరీక్షకు నిలిచిన ప్రజాశక్తిని పటిష్టం చేసుకోవడం, మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంతైనా అవసరం. ఆలోచనా పరులు ఎవరైనా పాలకపక్ష మీడియా పోకడలకే కొట్టుకుపోవడంగాక ప్రత్యామ్నాయ, ప్రజాస్వామిక సమాచార స్రవంతిగా ఆశయాలకు ఆలవాలంగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తిని తమదిగా భావించాలి. ఎంతో జటిలమైన గత సవాళ్లను అధిగమిస్తూ నాలుగు దశాబ్దాలను దాటి ముందుకు నడిచిన ప్రజాశక్తి చరిత్రకు తోడు ఇప్పుడు ఎందరో కొత్త శక్తుల చేరిక, చైతన్యవంతమైన ఉద్యమాల కదలిక అందుకు విశ్వాసమిస్తుంది. ◆



ప్రజాశక్తి ప్రారంభోత్సవంలో ఇఎంఎస్ నంబూద్రిపాద్‌తో పుచ్చలపల్లి సుందరయ్య

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
45వ వార్షికోత్సవం
ప్రతి అక్షరం- ప్రజల పక్షం అనే నినాదంతో
దినదినాభివృద్ధి చెందుతూ... ప్రజా సమస్యల
పరిష్కారం దిశగా అనునిత్యం ఉద్యమించే
దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా
పాఠకులకు, సిబ్బందికి ఇవే మా హార్థిక శుభాకాంక్షలు
ప్రసాద్ క్యాంటీన్
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి,
మదనపల్లి, అన్నమయ్య జిల్లా.


తొలి తెలుగు వాగ్గేయకారుడు అన్నమయ్య



తొలి తెలుగు వాగ్ధ్యేయ కారుడు తాళ్ళపాక అన్నమా చార్యులు. రాజంపేట – కడప రహదారి మార్గమధ్యంలోని మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న తాళ్ళపాకలో నారాయణ సూరి, లక్కమాంబలకు జన్మించారు. క్రీ॥శ॥ 1408 సంవత్సర వైశాఖ మాస నక్షత్రంలో మూడు గ్రహాల ఉచ్ఛదశలోనున్నప్పుడు రాజంపేట మండలం తాళ్ళపాక గ్రామంలో అన్నమయ్య జన్మించారు. చిన్నతనం లోనే వనజాక్షిచే ప్రసాదిం చబడిన జ్ఞానశక్తితో సర్వవిద్యలను నేర్చు కొన్నాడు. తాళ్ళపాకలో అన్నమయ్య ఆరాధ్య దైవంగా చెన్నకేశవస్వామి, సిద్దేశ్వర స్వామిని కొలిచేవాడు. తాళ్ళపాకలో చెన్నకేశవ ఆలయం, సుదర్శన ఆలయంలు ఉన్నాయి. సుదర్శన ఆలయంలో సుదర్శన చక్రం ప్రతిష్టించబడినది. సుద ర్శన చక్రం దేశంలో ఒక కాశిలో మాత్రమే ఉంది. అలాంటిది తాళ్ళపాకలో ఉండడంతో గొప్ప విశే షం. సిద్దేశ్వర ఆలయం 9, 10 శతబ్ధంలో నిర్మించినట్లు ఆధారాలున్నాయి. అంటరాని తనం కాలంలో కూడా సనాతనతో బ్రహ్మమొక్కడే పరబ్రహ్మక్కడే అని సర్వమతాలు ఏకమని చాటినాడు. అటు పిమ్మట తిరుమలకు బయలుదేరి అక్కడ స్వామి కీర్తనలు ఆలపించేవాడు. తల్లిదండ్రుల కోరక మేరకు తిరిగి తాళ్లపాకకు వచ్చి వివాహం చేసుకొన్నాడు. అన్నమయ్య భార్య తిమ్మక్క కూడా శుభద్రా పరిణయం రచించారు. అన్నమయ్య కుమారుడు పెద్ద తిరుమాచార్యులు కూడా కీర్తనలు రచించేవాడు. టంగుటూరును పాలిస్తున్న శాలువ నరసింహప్రభు అన్నమయ్యను ఆహ్వానించారు. అనంతరం అన్నమ్య ఆశీస్సులతో నరసింహ రాయులు పెనుగొండదీశాడు అయ్యాడు. రాజు తనపై సంకీర్తనలు రాయాలని కోరగా ఆయన తన సంకీర్తనలు స్వామి వారికే సొంతమని భక్తిని చాటు కొన్నాడు. ఇందుకు కోపించిన రాజు అన్నమయ్యను చెరశాలలో వేసి చిత్ర హింసలకు గురిచేశాడు. అతని భక్తికి పరవశమైన శ్రీనివాసుడు అన్నమయ్యకు విముక్తిని కలిగించి ప్రపంచ వ్యాప్తంగా ఆయన కీర్తిని ఇముడింప చేశాడు. అన్నమయ్య రచించిన 32 వేల సంకీర్తనలలో తిరుమల భాండాగారంలో దేవస్థానం ఆధ్వర్యంలో ఉన్నాయి. అందులో కేవలం 14,358 కీర్తనలు మాత్రమే వెలుగులోకి వచ్చాయి. తాళ్లపాక గ్రామంలో ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బ్రిటిష్ కాలం నాటి అధికారి క్యాంబెల్ అన్నమయ్య కీర్తనలు వెలుగులోకి తెచ్చారు. 1978లో అన్నమాచార్య ట్రస్టును ఏర్పాటు చేశారు. అనంతరం 1982లో తాళ్ళపాక గ్రామాన్ని గుర్తించి టిటిడి దేవస్థానం వారు 1982లో అన్నమయ్య ఆరాధన మందిరాన్ని నిర్మించి అందులో విగ్రహాన్ని ప్రతిష్టించారు. అప్పటి నుండి జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నారు.

600 జయంతి ఉత్సవాలతో అన్నమయ్యకు గుర్తింపు

600 జయంతి ఉత్సవాల సందర్భంగా తాళ్ళపాక ముఖ ద్వారా వద్ద మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి, నాటి టిడిపి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 2008లో 108 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసి జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తదనంతరం టిటిడి అధికారులు నామమాత్రం ఉత్సవాలు నిర్వహి స్తున్నారని ప్రజల నుండి విమర్శలు వెలువె త్తుతున్నాయి. టిటిడి అధికారులు అన్నమయ్య కీర్తిని ప్రచురింప చేస్తే మరింత భక్తులు సందర్శించే అవకాశం కలుగుతుంది.

- ♦ నేటికి అన్నమయ్య కీర్తనలు సజీవం
- ♦ ప్రతి ఏడాది జయంతి, వర్ధంతి వేడుకలు



బస్సు సౌకర్యం కల్పించాలి

రాజంపేట నుండి తాళ్ళపాకకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తే భక్తులు ఎక్కువ సంఖ్యలో దర్శించుకొని తాళ్ళపాకకు మరింత ప్రాచుర్యం వచ్చే అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా ఆలోచించాలని ప్రజలు కోరుతున్నారు.

- ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మంగంపేట బెరైటీస్



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మంగంపేట బెరైటీస్‌తో కడప ఖ్యాతి విస్తరిం చింది. ఖనిజాల ఖిల్లాగా ఉన్న కడపకు ప్రపంచ పటంలో స్థానం లభించింది. జిల్లాలోని రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం మంగంపేట వద్ద బెరైటీస్ ఖనిజ నిక్షేపా లున్నాయి. స్థానికంగా వీటిని ముగ్గురాయి అని పిలుస్తుంటారు. గతంలో భూ ఉపరితలంపైనే దొరికే ఖనిజాన్ని స్థానికులు పొడిగా చేసి ముగ్గులు వేసుకు నేవారు. క్రమంగా వీటిని ముగ్గురాయి అనే పేరుతో పిలిచేవారు. ప్రస్తుతం అదే పేరు స్థిరపడింది. 1940 ప్రాంతంలోనే బ్రిటీష్ ఇంజినీరింగ్ నిపుణులు ఈ ఖనిజాన్ని గుర్తించారు. రసాయనశాలలో పరీక్షించి బెరైటీస్‌గా గుర్తించారు. ఎక్కువ భాగం బేరియం సల్ఫేట్ ఖనిజాల్లో నిక్షిప్తమై ఉన్నట్లు నిర్ధారించారు. తరువాత కొందరు ప్రయివేట్ వ్యక్తులు ముగ్గురాయి వ్యాపారం ప్రారం భించారు. అప్పట్లో యంత్ర పరికరాలు పెద్దగా లేకపోవడంతో బెరైటీస్ ఖనిజాన్ని వెలికి తీయడం నెమ్మదిగా సాగేది. 1961 ఫిబ్రవరి 24న ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎపిఎండిసి) రంగప్రవేశం చేసింది. అప్పటికే 74 మిలియన్ టన్నుల ఖనిజ నిల్వలున్నాయి. మంగంపేట పరిసర ప్రాంతాల్లో సుమారు 161 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దేశంలో 98 శాతం ఖనిజ నిక్షేపాలు మంగంపేట ప్రాజెక్టులోనే ఉన్నారు. అమెరికా, రష్యా, జర్మనీ, మెక్సికో, మెరాకో, ఐర్లాండ్, బెరూ, థైర్లాండ్, చైనా, ఇటలీ, ఉత్తర కొరియా, టర్కీ దేశాల్లో బెరైటీస్ నిక్షేపాలున్నట్లు గుర్తించారు. ప్రపంచ ఎగుమతులలో 28 శాతం మంగంపేట నుంచి ఎగుమతి అవుతోంది. ఒకే చోట ఎక్కువ మందంతో ఖనిజం నిక్షిప్తమైంది మంగంపేట ప్రాజెక్టులోనే. స్పెసిఫిక్ గ్రావిటీ పరంగా ప్రపంచంలోనే నాణ్యమైంది. చైనాలో ఎక్కువ విస్తీర్ణంలో నిక్షేపాలున్నాయి. కానీ నాణ్యత, గ్రావిటీ తక్కువ. అందు వల్ల చమురు నిల్వలున్న గల్ఫ్‌దేశాలు భారత దేశంవైపే మొగ్గు చూపు తున్నాయి. 4.2 స్పెసిఫిక్ గ్రావిటీ కంటే ఎక్కువగా ఉన్న బెరైటీస్ ఈ ఖనిజాన్ని చమురు బావుల్లో ఉపయో గిస్తారు. ద్రవాన్ని పీల్చుకోక పోవడమే దీని ప్రధాన లక్ష్యం. అందున మంచి నాణ్యతగా ఉండడం అదనపు ఆకర్షణ. ఈ ఏడాదికి చైనా 3.50 మిలియన్ టన్నులు ఎగుమతి చేస్తుంటే భారత్ 1.70 టన్నులు ఎగుమతి చేస్తోంది. రేటు పరంగా భారత్ బెరైటీస్ ఖనిజానికి విలువ ఎక్కువ. తరువాత మెరాకో 0.92 మిలియన్ టన్నులు, యుఎస్ఎ 0.70 మిలియన్ టన్నులు, టర్కీ 0.25 మిలియన్ టన్నులు, ఇరాన్ 0.20, బెరూ 0.20 మిలియన్ టన్నులు ఎగుమతి చేస్తున్నాయి. ఉపయోగాలు బెరైటీస్ ఖనిజాన్ని గల్ఫ్‌దేశాల్లోని బోరు బావుల్లో డ్రిల్ చేయడానికి ప్రధానంగా ఉపయో గిస్తారు. ఇలా చేయడాన్ని డ్రిల్లింగ్‌మడ్ అంటారు. చమురును బెరైటీస్ పౌడరు పీల్చుకోదు. చమురు బావుల్లోని చమురును వెలికి తీయడానికి పౌడర్‌ను లోపలికి పంపుతారు. పౌడర్ లోపలికి పోయిన వెంటనే చమురు వెలుపలికి వస్తుంది. దీన్ని శుద్ధి చేసి బ్యారక్‌లలో నింపుతారు. ఇరాక్ లోని చమురు ఎగుమతులలో అగ్రస్థానం భారత్‌దే. మంచి నాణ్యత కల్గిన బెరైటీస్‌ను ఇందుకు వాడుతారు. బెరైటీస్ ఖనిజంలోని బెరియంను వేరు చేసి, బేరియం మీల్‌గా వైద్యవిధానంలో స్కానింగ్ సందర్భాల్లో ఉపయో గిస్తారు. పేకముక్కలు నాణ్యంగా ఆకర్షణీయంగా ఉండడానికి ఈ పొడిని వాడుతారు. పేపర్, కాడ్‌బోర్డు, లెదర్, లినోలియం, ప్లాస్టిక్, పెయింట్స్, సిరామిక్, స్టీల్ హార్డినింగ్, గ్లాస్ ఫనీష్ వంటి రంగాల్లో బెరైటీస్‌ను వినియోగిస్తుంటారు. ఇన్ని ఉపయోగాలున్నా స్థాని కంగా పల్వరైజింగ్ మిల్లులు మినహా సంబంధిత పరిశ్రమలు లేవు. పరిశ్రమలు నెలకొల్పుతా మని ప్రభుత్వాలు హామీలు ఇస్తూనే ఉన్నాయి. అమలు మాత్రం లేదు. నవ్యాం ధ్రలోనైనా ఏర్పాటవుతాయని యువత ఎదురు చూస్తోంది.

- ప్రజాశక్తి- రైల్వేకోడూరు


ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి
45వ
వార్షికోత్సవం
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక,
విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే
తెలుగు పత్రికా రంగంలో ప్రజా పక్షపాతిగా
పేరొంది ప్రజల హృదయంలో
చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక నిజాన్ని నిర్భయంగా
ఎలుగెత్తి చాటుతూ... ప్రజా సమస్యలు
పరిష్కారం దిశగా వార్తలు ప్రచురిస్తూ ప్రతి
ఉదయాన్నే ప్రజలను పలకరించే
దినపత్రిక 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభసందర్భంగా ఇవే
మా హృదయపూర్వక శుభాకాంక్షలు...
చమర్తి జగన్‌మోహన్ రాజు
రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్,
రాజంపేట, అన్నమయ్య జిల్లా.